ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 74003.

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు 23-00
అర్ధ సంవత్సరానికి	రు 15-00	రు 12 00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-00
నెలకు	రు 2-85	రు. 2-50

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరా శాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాబినెట్ 99 అం॥ వరకు		
కంట్రాక్టు	కాలం అం॥ 15	4-00
100 అం 12 నెలలు	,,	3-00
కంపెనీలు పెండరు కోరు నోటీసులు	,,	6 00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4-00

Regd: A-369.

సంపుటి: 2 సంచిక: 301 ★ సికిందరాబాద్, 17-8-1962 శుక్రవారం ★ 6 పేజీలు: 7 నయా పైసలు

Public Relation, Hyd. A. P. 110391

రాష్ట్రంలో టర్బైన్లకై కోటిరూపాయల విదేశమారకం మంజూరు

రాకెట్ల ప్రయోగానికి ప్రభుత్వ పథకం

న్యూఢిల్లీ, ఆగస్టు 16

భారతదేశం విరోధదేశపు దేశంలో రాకెట్లు ప్రయోగంజాలని ప్రభుత్వం సంకల్పించినదని లోకసభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ పార్లమెంటరీ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ అహమద్ మొహియుద్దీన్ నేడు చెప్పారు (పి టి ఐ)

ఒకే కక్ష్యలో రెండు ఉపగ్రహాల ప్రయాణం

ప్రయోగ సాఫల్యంపట్ల సోవియట్ శాస్త్రజ్ఞుల హర్షం

మాస్కో ఆగస్టు 16

రష్యన్ రోదసి యాత్రికులు పావెల్ పొపొవిచ్, ఆండ్రియన్ నికోలయేవ్ లు భూమికి తిరిగివచ్చి పాటలు పాడారని నేడు వేడి వేడి టి (కాగారని నేడు 'ప్రావా' ప్రచురించింది.

పూలను ఆఘ్రాణించారు. ఈ రోదసి యాత్రికులకు ఈ వారాంతంలో మాస్కోలోని రెడ్ స్క్వేర్‌లో బ్రహ్మాండమైన సన్మానం జరుగనున్నది బహుశా ఈ సన్మానం శనివారం జరగవచ్చని పెక్కుమంది భావిస్తున్నారు.

అమెరికన్‌లు విడియోగించిన రోదసి నౌకల కంటే రష్యన్ల నౌకలు సువిశాలమైనవని ఒక భ్యాష్యంలో టాస్ పేర్కొన్నది.

ఈ భ్యాష్యంలో ఇంకా ఇలా ఉన్నది "రోదసి యాత్రికులకు అనువరమైన పొదల వంటి త్రినింటిని రష్యా సమకూరుస్తున్న దశలో ప్రాణవాయువు ఆహారాలను తక్కువగా వినియోగించుకోవడానికి అమెరికన్‌లు యోగాభ్యాసాలతో పరిశోధనలు జరుపుతున్నారు

ఒకే కక్ష్యలోకి పెక్కు మృత్నికు అను పంపవచ్చునీఈనుమృత్నికుల ప్రయోగంలో అంతరిక్ష పరిశోధనాలయాలను స్థాపించ వచ్చని నికోలయేవ్ పావెల్ పోపోవిచ్ గగన విహారంవల్ల మాత్ర ప్రాయంగా తేలినదని భూభౌతిక శాస్త్రజ్ఞుడు నికోలాయ్ మెత్రాలిన్ అన్నారు.

చంద్రమండలయానానికూడా వీలు ఉన్నదని ఈ రోదసియాత్రికుల గగన విహారం నిరూపించినదని ఆయన పేర్కొన్నారు.

లోకసభలో మంత్రి అలగేశన్ ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 16

ఆంధ్ర ప్రదేశ్‌లో రెండు గ్యాస్ టర్బయిన్లను నెలకొల్పే నిమిత్తం సుమారు కోటి రూపాయల మేరకు విదేశీమారకద్రవ్యాన్ని విడుదల చేసినట్లు కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖల స్టేట్ మంత్రి శ్రీ అలగేశన్ నేడు లోకసభలో ప్రకటించారు

శ్రీ యల్లమందారెడ్డి ప్రశ్నకు సమాధానమిస్తూ కొత్తగా రెండు టర్బయిన్లను నెలకొల్పుటంవల్ల అదనంగా 20 మెగావాట్ల విద్యుచ్ఛక్తి లభ్యం కాగలదని శ్రీ అలగేశన్ వివరించారు

మైసూరు ప్రభుత్వ అభ్యర్థనపై రెండు గ్యాస్ టర్బయిన్లను దిగుమతి చేసుకోవటానికి కేంద్రం అనుమతించినట్లు ఆయన పేర్కొన్నారు.

రైలుప్రమాదాల గణాంకాల వివరాలు

న్యూఢిల్లీ ఆగస్టు 16

ఈ సంవత్సరం జనవరి జూలై నెలల మధ్యకాలంలో దేశంలో 1100 రైలు ప్రమాదాలు సంభవించాయని లోకసభలో రైల్వే ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి శ్రీ ఎన్. ముర్మా ప్రశ్నకు సమాధానమిస్తూ తెల్పారు.

వీటిలో 182 ప్రమాదాలు ప్రయాణీకుల రైళ్లు ఢీకొనడం పట్టాలు తప్పడంవల్ల సంభవించినవి. 618 ప్రమాదాలు ఇతర రైళ్ళకు సంభవించినవి. మిగతా 151 ప్రమాదాలు రైళ్ళలో అగ్నిప్రమాదాల కారణంగా సంభవించినవి.

ఈ ప్రమాదాలలో మొత్తం 180 మంది చనిపోయారు. 188 మందికి తీవ్ర గాయాలు 674 మందికి స్వల్ప గాయాలు తగిలినవి

488 ప్రమాదాలు సిబ్బంది పని చేయనందువల్ల 110 ప్రమాదాలు రైల్వేలకు చెందని సిబ్బంది అలక్ష్యం వల్ల 8 ప్రమాదాలు విధ్వంసక చర్యలవల్ల సంభవించినవి.

(పి. టి. ఐ.)

రంగూన్‌లో భారత పిలేఖరి నిర్బంధం

రంగూన్ ఆగస్టు 16

ఢిల్లీ హిందూస్థాన్ టైమ్స్ విలేఖరి శ్రీ జి యస్ భార్గవ "భిన్నరకాల దర్శనాలు" అనే పుస్తకంలో కొన్ని భాగాలు మండి రంగూన్ అధికారులు నిర్బంధించారు.

ఉత్తర బర్మాలో పర్యటన ముగించుకొని శ్రీభార్గవ గత రాత్రి రంగూన్ చేరుకోన్నారు.

ఈయన నిలువుదల భారత దౌత్య ప్రతినిధితో పాటు బర్మా అధికారులపై సంఘం దృష్టిని మళ్లించి ఉన్నట్లు తెలుస్తున్నది.

రాత్రి రాద్దు పోయిన తిరుగుప్రాత ఈ విషయంపై బర్మా ప్రభుత్వం ఒక ప్రకటన చేయవలసి యున్నది.

(పి. టి. ఐ.)

లోక్‌సభకు డాక్టర్ లోహియా పోటీ

అలహాబాద్ ఆగస్టు 16

పోలిస్ నాయకుడు డాక్టర్ రామ మనోహర్ లోహియా ఉత్తర ప్రదేశ్ రిపబ్లికన్ పార్లమెంటరీ నియోజక వర్గం నుండి జరిగే ఉపఎన్నికలో పోటీ చేయనున్నారని ధర్మ వీర్ గోస్వామి అనబడే స్థానిక పోలిస్ నాయకుడు నేడు పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

ఈ నియోజక వర్గం నుండి ఎన్నికైన సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు రమాన్ మృతి వల్ల ఈ ఉపఎన్నిక జరగవలసి వచ్చింది.

మిర్జాపూర్ వెళ్లుగత రాత్రి ఇక్కడకు వచ్చిన శ్రీ లోహియా పోటీ చేయడానికి అంగీకరించారని కూడా శ్రీ గోస్వామి తెలియజేశారు.

గత జనరల్ ఎన్నికలలో పూల్‌పూర్ నియోజక వర్గం నుండి ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూతో డాక్టర్ లోహియా పోటీ చేసి ఓడిపోయారు.

(పి. టి. ఐ)

డాక్టర్ ఎన్. భగవంతం

రక్షణశాఖలో కొత్త విషయాల పూర్తికాలిక సలహాదారుగా నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు 16

బెంగుళూరులో భారతవిజ్ఞాన సంస్థ డైరెక్టర్ సూరి భగవంతం రక్షణ మంత్రికి పూర్తికాలిక శాస్త్ర విషయాల సలహాదారుగానూ రక్షణశాస్త్ర పరిశోధనలూ అభివృద్ధి మండలి డైరెక్టరు జనరలుగా నియుక్తులయ్యారు.

రష్యా రోదసియాత్రిక ద్వయం సురక్షితంగా భూమికి చేరిక

మాస్కో ఆగస్టు 16

రష్యన్ రోదసియాత్రికద్వయం అండ్రియన్ నికోలయేవ్, పావెల్ పాపోవిచ్ లిరువురూ తాము బయలుదేరి వెళ్ళిన కాస్మోడ్రోమేరు సమీపంలోని ఎడారిలో సురక్షితంగా నిన్న అంతరిక్షం నుంచి భూమికివచ్చి దిగారు.

మధ్యాసియా రోదసిలో గడపడం ద్వారా శాస్త్ర తమ రోదసి నౌకలలో భూమికి తిరిగి రావడంలో కూడా ఈ పూర్వ యాత్రికద్వయం మరో మహోత్తర విజయసాధనంలో ప్రథములైనారు

కజక్ స్థాన్ మధ్య ప్రాంతంలోని కజక్ వస్త్రపరిశ్రమలో ఉన్న కరగాండా పారిశ్రామిక నగరానికి దక్షిణంగా ఉన్న ఎడారి ప్రాంతంలో వారు తమ రోదసి నౌకలతో సహా వచ్చిదిగారు

వారికి స్వాగతం చెప్పేందుకు వెళ్ళిన డాక్టర్లు బృందం మిత్రులు. పత్రికా వారితో తాము సురక్షితంగా ఉన్నట్టు ఆ యాత్రికు లిరువురు తెలిపారు.

ప్రయోగసమయంలోనుమధ్యాసియా కంటే తిరిగి భూమికి రావటంలోను కలిగిన శ్రమను వారు తట్టుకోగలిగినట్టు టాస్ తెలుపుతున్నది వోస్టాక్-3, 4 నౌకలలోనివలెనే రాలలో పరిమితంగా పనిచేసినట్టు వారు వివరించారు.

ఈ యాత్రికులిద్దరు వారంరోజు లైనా పూర్తి విశ్రాంతి గైకొంటారనిఆ పేర్కొన్నారు.

తత్పశ్చాత్ వారికి వీరోచిత లాంచనాలతో మాస్కోలో ప్రధాని కృశ్చేవ్ సన్మానం జరుపుతారని తెలుస్తున్నది. ఈలోగా వారిరువురు ప్రయాణాల వల్ల లభించిన సాంకేతిక సమాచారాన్ని శాస్త్ర వేత్తలు పరిశీలిస్తారు.

అండ్రియన్ నికోలయేవ్ 16 లక్షల మైళ్ళు అంటే చంద్ర మండల యాత్రకి రెట్టింపు దూరం 90 గంటలలో పయనించారు పాపోవిచ్ 70 గంటలలో 12 లక్షల 40 వేల మైళ్ళ దూరం ప్రయాణం చేశారు.

ప్రధానిఅభినందనలు

న్యూఢిల్లీ ఆగస్టు 16

ఒకేసమయంలో ఇద్దరు రోదసి యాత్రికులు గగనవిహారం చేయడం అద్భుతమని శాంతిస్థాపనకు ఇది మరింత దోహదకారి కాగలదని ఆశిస్తున్నానని మాస్కో రేడియోఅభ్యర్థనపై ఇచ్చిన సందేశంలో ప్రధానిజవహర్ లాల్ నెహ్రూ పేర్కొన్నారు.

రంగూన్ లో భారత విలేఖరి నిర్బంధం

రంగూన్ ఆగస్టు 16

ఢిల్లీ హిందూస్థాన్ టైమ్స్ విలేఖరి శ్రీ జి యస్ భార్గవ "భిన్నరకాల దర్శనాలు" అనే పుస్తకంలో కొన్ని భాగాలు మండి రంగూన్ అధికారులు నిర్బంధించారు.

ఉత్తర బర్మాలో పర్యటన ముగించుకొని శ్రీభార్గవ గత రాత్రి రంగూన్ చేరుకోన్నారు.

ఈయన నిలువుదల భారత దౌత్య ప్రతినిధితో పాటు బర్మా అధికారులపై సంఘం దృష్టిని మళ్లించి ఉన్నట్టు తెలుస్తున్నది.

రాత్రి రాద్దు పోయిన తిరుగుప్రాత ఈ విషయంపై బర్మా ప్రభుత్వం ఒక ప్రకటన చేయవలసి యున్నది.

(పి. టి. ఐ.)

లోక్‌సభకు డాక్టర్ లోహియా పోటీ

అలహాబాద్ ఆగస్టు 16

పోలిస్ నాయకుడు డాక్టర్ రామ మనోహర్ లోహియా ఉత్తర ప్రదేశ్ రిపబ్లికన్ పార్లమెంటరీ నియోజక వర్గం నుండి జరిగే ఉపఎన్నికలో పోటీ చేయనున్నారని ధర్మ వీర్ గోస్వామి అనబడే స్థానిక పోలిస్ నాయకుడు నేడు పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

ఈ నియోజక వర్గం నుండి ఎన్నికైన సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు రమాన్ మృతి వల్ల ఈ ఉపఎన్నిక జరగవలసి వచ్చింది.

మిర్జాపూర్ వెళ్లుగత రాత్రి ఇక్కడకు వచ్చిన శ్రీ లోహియా పోటీ చేయడానికి అంగీకరించారని కూడా శ్రీ గోస్వామి తెలియజేశారు.

గత జనరల్ ఎన్నికలలో పూల్‌పూర్ నియోజక వర్గం నుండి ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూతో డాక్టర్ లోహియా పోటీ చేసి ఓడిపోయారు.

(పి. టి. ఐ)

చెర్లపల్లిలో దొమ్మీ: ముగ్గురి మరణం

హైదరాబాదు, ఆగస్టు 16

కడపజిల్లా చెర్లపల్లి గ్రామంలో గత మంగళవారం మధ్యాహ్నం జరిగిన దొమ్మీలో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయినట్టు మరొకరు గాయపడ్డట్టు నేడిక్కడికి అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది

మోగూరి చిన్నారెడ్డి అనే అతని అను రూయులు అన్నవరం నాగిరెడ్డి అనే అతని వరంపై మారణాయుధాలతో కాడి జరిపారని తెలుపుతున్నారు.

ఈ దాడిలో ఇద్దరు అక్కడికక్కడ మరణించారని మరొకరు తర్వాత ఆస్పత్రిలో చనిపోయారని తెలుస్తున్నది.

(ఎ. ఎఫ్. ఎస్.)



16వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఢిల్లీలో ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసే ముందు ప్రధాని నెహ్రూ త్రివిధ సేనల సైనిక విన్యాసాన్ని పరిశీలించు నప్పటి దృశ్యం

దేశం నలుమూలలా స్వాతంత్ర్య దినోత్సవాలు

సమైక్యతా సాధనకై భారత ప్రజల కంకణ ధారణ

నిన్న ఆగస్ 15వ తేదీన దేశం నలుమూలలా ప్రజలు 15వ స్వాతంత్ర్యోత్సవ దినం అత్యంత వైభవంగా జరుపుకున్నారు రాజధాని నగరంలో రాష్ట్రాల ముఖ్య పట్టణాలలో సభలు, సమావేశాలు, ఉరేగింపులు, జండావందనాలు జరిగినవి. దేశ రక్షణకు సమైక్యతా సాధనకు జీవితాలు అంకితం చేస్తామని ప్రజలు దృఢ దీక్ష గైకొన్నారు.

భారతదేశం నిన్న 16వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంతోత్సాహంతో జరుపుకుంది ఢిల్లీ ఎర్రకోటపై ప్రధాని నెహ్రూ అతులాదివ్రాల పార్టీ ధ్వజాల మధ్య జాతీయ పతాకాన్ని ఎగురవేస్తూ. దేశ శేషకు. రక్షణకు ప్రజలందరూ దీక్షాబద్ధులై కట్టుబాలని పరస్పర సహకారంతో దేశాభివృద్ధికి కృషి చేయాలని ఉద్ఘాటించారు.

దేశాన్ని బలహీనపరిచే కుటుంబపరిచర్య అయినా అది విద్రోహకరమైన చర్యే అవుతుంది. కనుక ప్రజలు కులమత విచక్షతకు తావు ఇవ్వకుండా స్వస్తి చెప్పాలని జనిఆయన హెచ్చరిక చేశారు

హైదరాబాద్, ఆగస్టు 16

ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి నిన్న ఉదయం సికింద్రాబాదు పెరేడు మైదానంలో పేలాది ప్రజల హర్షధ్వానాల మధ్య జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు.

జాతీయ పతాకాన్ని ఎగురవేయడానికిముందు ఆయన సైనిక వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంలో మాట్లాడుతూ ఆయన అత్యంత క్లిష్ట పరిస్థితులలో ధైర్య సాహసాలతో మన దేశ ఉత్తర సరిహద్దులను కడుజాగరూకతతో కాపాడుతున్న మన సైనికులను ఉత్సాహ పరచడానికి ప్రజలు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

పోలీసు సూపరింటెండెంట్ డి నాగేంద్ర స్వగిరి రెడ్డి వత్యేక సాయుధ పోలీసు దళం అసిస్టెంటు కమాండెంటు వి. పుల్లయ్య పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు టి డి. అంజాజీరావు డి. యస్. పి. సి. శ్రీనివాసులు నాయుడు. యస్. రామారావు. వి ఉమామహేశ్వరరావు వీరు ముగ్గురు పోలీసు ఇన్స్పెక్టర్లు, పైముగ్గురికి పోలీసు పైర్ సర్వీస్ మెడల్సు అను బహూకరించారు.

తిరువేంద్రం

మద్యనిషేధ చట్టాన్ని ఉల్లంఘించిన వారిని కఠినంగా శిక్షించేందుకై వీలుగా ఈ చట్టాన్ని ఎవరినీ స్వతంత్ర్య దినోత్సవ రోజున విడుదల చేయరాదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలోని అన్ని జిల్లా ప్రధాన కార్యాలయాలలో ఉదయం సైనిక కవాతులు జరిగాయి.

జంటనగరాలలో పాఠశాలలు కళాశాలలు పార్కులలోయింకా పలుచోట్ల జాతీయ జండా ఆవిష్కరణ ఉత్సవాలతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి

బార్బోరేషన్ భవనంలో మేయరు రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయంలో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జి. బ్రహ్మయ్యలు జాతీయ పతాకాన్ని ఎగురు వేశారు.

కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ.యం.యస్ నంబూదిరిపాద్ జాతీయ పతాకాన్ని ఎగురవేస్తూ ముందు ముందు దేశంలో రాజకీయ స్వేచ్ఛ తద్వారా సాంఘిక ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించాల్సిన అవసరం ఎంతో ఉందని ప్రజలను ఉద్దేశించి ప్రసంగం చేశారు.

సాయంకాలం నగరంలో పెద్ద పెద్ద భవనాలు బజార్లు విద్యుద్దీపాలంకరణతోను జాతీయ పతాకాలతోను కమ్మని వండువుగా అలంకరించారు.

ఇంట నగరాలలో పలుకార్యాలలో ప్రత్యేకంగా ఆటలపోటీలు జరిగాయి. ముఖ్యమంత్రి గవర్నర్ టీముల మధ్య జరిగిన ఎగ్జిబిషన్ ఫుట్ బాల్ మ్యాచ్‌ని గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ తిలకించారు

సికింద్రాబాదు పెరేడు మైదానంలో జరిగిన మార్చి పాస్ట్‌లో యస్. పి. సి, జూనియర్ విద్యార్థుని దళం సైనిక బ్యాండు వాద్యపు లయతో చక్కగా తమ అడుగులను వేస్తూ, చిరునవ్వులతో సమర్పించిన వందనం అందరిని ఆకర్షించింది.

అనంతరం ముఖ్యమంత్రి మాతిలో మునిగి పోతున్న బాలుని సాహసంతో రక్షించిన మాజీ పోలీసు జవాను శ్రీ పి. కొండలరావుకు రాష్ట్రపతి పోలీసు పతకాన్ని బహూకరించారు.

ఈ (కింది వారికి కూడా రాష్ట్రపతి పతకాలను ఆయన బహూకరించారు. శ్రీయుతులు వి. యస్. రామమూర్తి రిటైర్డు పోలీసు ఇన్స్పెక్టరు (జనరల్) కె రామచంద్రారెడ్డి (పోలీసు సూపరింటెండెంట్ డి నాగేంద్ర స్వగిరి రెడ్డి (వత్యేక సాయుధ పోలీసు దళం) అసిస్టెంటు కమాండెంటు వి. పుల్లయ్య పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు టి డి. అంజాజీరావు డి. యస్. పి. సి. శ్రీనివాసులు నాయుడు. యస్. రామారావు. వి ఉమామహేశ్వరరావు వీరు ముగ్గురు పోలీసు ఇన్స్పెక్టర్లు, పైముగ్గురికి పోలీసు పైర్ సర్వీస్ మెడల్సు అను బహూకరించారు.

(మిగతా 3వ పేజీలో)

ఇరియన్ ఒప్పందంపై ఇండోనేసియా, హాలండ్ సంతకాలు

వచ్చే మే నాటికి పరిపాలనాధికారం అప్పగింత

ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 16

పశ్చిమ ఇరియన్ (శిచ్చిమన్యూగినీ) పరిపాలనాధికారాన్ని ఐక్యరాజ్యసమితికి తరువాతవచ్చే మేనెల 1 వ తేదీనాటికి ఇండోనేసియాకు బదిలీచేసే విషయమై హాలెండ్ ఇండోనేసియా దేశాలు నిన్న ఒప్పందంపై సంతకాలు చేశాయి ఈ ఒప్పందంలో గత 15 సంవత్సరాలుగా ఆ రెండుదేశాలకు మధ్య కొనసాగుతున్న వివాదం పరిష్కారమైనది.

ఇండోనేసియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుభాండ్రియో అమెరికాలో హాలండ్ రాయబారి హెర్మన్ వాన్ రియోకన్ సమితిలో హాలెండ్ ప్రతినిధి స్కూక్ మాన్ ఒప్పందంపై సంతకాలు చేశారు.

భారతీయ కాలమానం ప్రకారం నిన్న రాత్రి 8.57 గంటలకు ఒప్పందంపై సంతకాలు చేయుట ముగిసింది.

సమితి ప్రతినిధులు అధికారులు విలేఖరులతో గ్రీన్‌విచ్‌లోయున్న భద్రతామండలి కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ ఒప్పందం కుదరటానికి కారకులైన సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ "అత్యంత ప్రాధాన్యతకల సంఘటనగా" సంతకాలు జరగాయని వర్ణించారు.

గత నవంబర్ లో సమితి కార్యదర్శి పదవీ స్వీకారానంతరం దౌత్యరంగంలో ఉథాంట్ సాధించిన ప్రథమవిజయంగా ఇరియన్ ఒప్పందాన్ని పేర్కొనవచ్చు

సమితి చరిత్రలో ప్రథమ వర్ధాయంగాను విస్తృత ప్రాంతంపై తన ఒప్పందం ద్వారా శాంతియుత పరిపాలనాధికారం అప్పగించిందనీ, అ ఖర్చును ఆ రెండు దేశాలు భరిస్తాయనీ, సమితి ఇతర వత్యదేశాలు భరించవలసిన అవసరం లేదనీ, ఉథాంట్ వివరించారు.

హాలెండ్ ఇండోనేసియా దేశాలు దౌత్య సంబంధాలను తిరిగి నెలకొల్పుకొంటాయని కూడా ఉథాంట్ పేర్కొన్నారు. ఈ ఒప్పందాన్ని కూడా తప్పకుండా పాటించవలసిందిగా ఉభయ దేశాలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ఇండోనేసియా సమైక్యతా సాధన కారణంగా ఇది మహత్తర జాతీయ సంఘటన అని డాక్టర్ సుభాండ్రియో ప్రకటించారు. ఉభయ పక్షాలను సమావేశ పరచి వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించటానికి చొరవతో కృషి చేసి

(మిగతా 3 వ పేజీలో)

రైలు ప్రమాదాలపై సమగ్ర దర్యాప్తు

లోకసభ చర్చాసమయంలో సభ్యుల అభ్యర్థన

న్యూఢిల్లీ ఆగస్టు 16

దేశంలో రైలుప్రమాదాలపై లోకసభలో నేడు అసంపూర్ణచర్చ జరిగినప్పుడు సభ్యులు రైల్వేల సర్వేహజుపై అమూలాగ్రంగా నిశిత దర్యాప్తు జరపాలని కోరారు

చర్చలో రైల్వే పరిపాలనపై తీవ్ర విమర్శలు వచ్చాయి. దేశంలో రైలు ప్రయాణాలకు భద్రత కలిపించాలని సభ్యులు కోరారు.

అంతకు ముందు చర్చను ప్రారంభిస్తూ రైల్వే మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ ఇలా అన్నారు: రైలు ప్రమాదాల నివారణకు చేయవలసిన కృషి చాలా ఉన్నదని నామట్టుకు నేను భావిస్తున్నాను కాని రైలు ప్రమాదాలు పెరుగుతున్నాయను కోవడం మాత్రం సరియైన విషయం కాదు.

రైలు ప్రమాదాలు పెరగటం లేదని రుజువు వరచడానికి మంత్రి పెక్కు సంఖ్యా వివరాలను సభకు సమర్పించారు.

ఈచర్చ ఆగస్టు 9 వ తేదీనాడు రైలుప్రమాదాల గురించి సభకు సమర్పించిన ప్రకటనపై జరిగినది జూన్ 23 నుంచి ఆగస్టు 13 తేదీల మధ్య దురదృష్టవశాత్తు ప్రమాదంతోసహా మొత్తం 15 ప్రమాదాలు జరిగాయి. వీటిలో 74 మంది మరణించారు. 182 మంది గాయపడ్డారు.

గత సంవత్సరం జనవరినుండి జూన్ మాసం వరకు 1010 ప్రమాదాలు జరిగితే ఈసంవత్సరం అదేకాలంలో 948 ప్రమాదాలు మాత్రమే జరిగాయని మంత్రి పేర్కొన్నారు

ఇదేవిధంగా సంవత్సర సంవత్సరానికి ప్రమాదాలసంఖ్య తగ్గుతున్నదని మంత్రి తెలిపారు. ఈ ప్రమాదాలు నివారించటానికి వాస్తవమైన చర్యలన్నీ గైకొనబడుతున్నవని ఆయన తెలియజేశారు.

అవసరమైన యంత్ర పరికరాలను సమకూరుస్తూ సమర్థతను పెంచేందుకు రైల్వే నిల్వందికి అవకాశం ఉన్నంత వరకు సాంకేతిక శిక్షణకూడా ఇవ్వబడుతున్నదని మంత్రి అన్నారు.

నియమ నిబంధనలు తు.చ. తప్పకుండా పాటించబడునట్లుచూచి అవసరమైన సందర్భాలలో వెంటనే క్రమశిక్షణ చర్యలుకూడా గైకొనబడుతున్నవని మంత్రి తెలిపారు.

(పి. టి. ఐ)

శ్రీ భీమసేన్ సచార్ బొంబాయిరాక

బొంబాయి: ఆగస్టు 16

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ హైదరాబాదు నుండి విమానంలో నేటి రాత్రి బొంబాయి వచ్చారు. [పి.టి.ఐ]

దేవయ్యా . . .

"అవతోయ్ ఆ భాతాలాన్ని మీరేం అంతరిక్ష యాత్రికులా?"

గోదావరికి వరద

రాజమండ్రి ఆగస్టు 16

గత మూడు రోజులుగా గోదావరి నదీ పరవళ్ళు తొక్కుతు ప్రవహిస్తున్నది. మొన్న సాయంత్రం 6 గంటలకు ధవళేశ్వరం ఆనకట్టపై 9 అడుగుల నీరు ప్రవహిస్తున్నది నేడు ఉదయం 9 గంటలకు ఆనకట్టపై నీటి ప్రవాహం 14 అడుగులు వున్నది. వరద సహాయక సమితి అత్యవసర సమావేశాన్ని రేపు డివిజనల్ ఆఫీసర్ శ్రీ చంద్ర మోహన్ బాలాల్ ఏర్పాటు చేశారు.

నేటి మట్టం ఉధృతం ఇంకా రెండు అడుగులు పెరుగవచ్చు నమకొంటున్నారు

సింహళ ఆర్థికమంత్రి రాజీనామా?

స్థానిక పత్రిక వార్త

కొలంబో ఆగస్టు 16

ఆర్థిక మంత్రి శ్రీ పెరెరా అరీడియస్ బండారు నాయకే తన మంత్రిత్వానికి రాజీనామా ఇచ్చారని సింహళ భాషా పత్రిక "దివాలా" ఒక స్పెషల్ ఎడిషన్‌లో నిన్న రాత్రి ప్రకటించింది.

పంచాంగం

శుక్రవారం

17-8-1962

శ్రీ శుభకృత్ సం॥ రం॥ శ్రావణ మాస విదియ రాత్రి 6-55 వరకు తతీయ. ఉదయం 11-11 వరకూ పూర్వం సాయంత్రం 4-58 మొదలు 6-14 వరకు.

వ్యాపారస్తులకు: నెలవడి బంగారాలు పెంచి ప్రతిమాలు తేళ్ళ నూనె దినుసుల ధరలు పెరుగుగల మినగులు పెరుగుకు మంది.

రైతులకు: ఉదయం కంటె సాధ్యాన్నా వ్యవసాయపు పనులకు అనుకూలము. దున్నుటకు మంచిది.

మంచిచెడలు: వ్యాపార వృద్ధికి బ్యు ఇచ్చిపుచ్చుకోడాలకు పెట్టుబడులకు ప్రయాణాలకు. నూతన గృహ ప్రవేశములకు. వాహనములు. వంత వస్తువులు కొనుటకు. లాయ్యుల సంప్రదించుటకూ, శుభ కార్యాలకు మంచిది.

అదృష్ట సంఖ్యలు:- 8-6-3

ఆంధ్రభూమి

శుక్రవారం ఆగస్టు 17, 1962

నాయకుల ప్రబోధాలు: ప్రజల నిర్లిప్తత

నాయకులూ, పాలకులూ స్వాతంత్ర్య దినోత్సవంనాడు యిచ్చే ఉపన్యాసాల వల్లా, చేసే హితబోధలవల్లా కొన్ని ఉపయోగాలు లేకపోలేదు. ముఖ్యమైన ఒక ఉపయోగం – దేశావసరాల జాబితా తయారీ. ప్రస్తుతం దేశాన్ని వేధిస్తున్న సమస్యలేవో పట్టిక రూపంలో పెద్దలు మనకు తెలియచేస్తారు. అవేవో సూటంగా ప్రజలకు సైతం తెలుసుగదా అంటే పునశ్చరణవల్ల నష్టం లేదని పెద్దల అభిప్రాయం. నేటి సమస్య లేమిటి? – అంటే – దేశ భద్రత ప్రమాదంలో పడింది; అందువల్ల నేటి ప్రధానావసరం ఐకమత్యం. అటు తరువాత మన మందరం శ్రమించి వ్యవసాయిక, పారిశ్రామిక రంగాలలో ఉత్పత్తి పెంచాలి. కుల, మత, ప్రాంతీయ, భాషా సంకుచిత్వాలు బోగొట్టుకుని జాతీయ దృష్టి అలవరచుకోవాలి.

పట్టిక యీపాటికే ప్రజలందరికీ కంఠస్థం అయింది. పట్టిక తయారుచేయగానే సమస్యలు పటాపంచలయిపోతే – యిక కావలసిన దేమున్నది? వ్యాధి ఉన్నది లక్షణాల ఎదానం సరిగానే జరిగింది. కాని వ్యాధి నిర్మూలించే సరియైన ఔషధాలేవీ? లేవు. సరియైన చికిత్స జరుగకపోగా, విషగ్రస్తులంతా కలిసి తమకే చికిత్స, కావలసిన పద్ధతిలో ప్రవర్తిస్తున్నారు. జిహ్వా చాపల్యం ఉన్న వైద్యుడు, పథ్యం చేయమని రోగికి సలహా యిస్తూ, రోగి ముందట తానే అజీర్ణ పదార్థాలు భుజిస్తూంటే, గౌరవాన్ని కోల్పోతాడు.

మన సమస్యలన్నింటికీ మూలపేరు అయిన ఆదిసమస్య ఒకటున్నది. శుష్క ప్రబోధమే గాని ప్రబోధాలను ఆచరణలో పెట్టే శక్తి నాయకులకే కొరవడింది. అదీ మన మూల సమస్య. ఐకమత్యం కావాలని ఎలుగెత్తి అరిచే నాయకులే తమలో తాము కలహించుకుంటూ, ముఠాలు సృష్టించుకుంటూ దేశైకమత్యాన్ని విచ్ఛిన్నం చేయడానికే అహరహమూ కృషి చేస్తున్నారు. అటువంటి వారి చర్యలను అరికట్టి సరియైనదారికి తెచ్చే శక్తి అగ్రనాయకులకు లేదు. కుల తత్వాన్ని ఆధారం చేసుకుని ఎన్నికలలో అభ్యర్థులను నిలబెట్టి వోట్లను అర్థించే పాలకవర్గం మంత్రివర్గ నిర్మాణంలో కులతత్వాలను అధిగమించలేని పాలకవర్గం. కాలేజీ సీట్లలో, ఉద్యోగాలలో కులానికి అత్యధిక ప్రాధాన్యమిచ్చే పాలకవర్గం, ప్రజలలో కుల తత్వం పోవాలని ప్రబోధించి ఏంలాభం? అన్ని అంశాలలోనూ అంతే. నాయకులకూ, పాలకవర్గానికీ లక్ష్యశుద్ధి లేదు; ఆదర్శాలను ఆచరణలో పెట్టాలనే అభిలాషలేదు. భావవిప్లవం నాయకుల ప్రవర్తనలో ముమ్మందు ద్యోతకం కావాలి.

అందుకే ప్రబోధాలు ఎక్కువవుతున్నకొద్దీ దేశంలో అనైకమత్యం, కుల మత, ప్రాంతీయ తత్వాలూ మరింతి ఎక్కువవుతున్నాయి. ఆచరణ లేని ప్రబోధం ప్రజల దృష్టిలో హాస్యాస్పదం అవుతుంది. నేడు అదే జరుగుతున్నది. ఉదాహరణకు మొన్న మద్రాసు రాష్ట్రంలోని తిరుచంగోడు పార్లమెంటు ఉపయెన్నిక తీసుకోవచ్చు. అన్ని ప్రబోధాలు విన్నతరవాత వోటర్లు వెళ్ళి డి. యమ్. కె అభ్యర్థిని గెలిపించారు. ఎందువల్ల? తిరుచంగోడు వోటర్లకు పాలకవర్గ ప్రబోధాలలో విశ్వాసం పోయింది. జనరల్ ఎన్నికలు పూరయి పట్టుమని అయిదు మాసాలు పూరికాకమునుపే మళ్ళీ ఉపయెన్నికను చేచేతులారా తెచ్చిపెట్టిన పాలకవర్గ నిర్లక్ష్యానికీ, బాధ్యతా రాహిత్యానికీ, ప్రజలు విసుగెత్తిపోయారు. కిష్టపడి డాక్టర్ సుబ్బరాయన్ గెలిచాక, ఆయనను తీసుకువెళ్ళి బొంబాయి గవర్నరుగా నియమించారు. కాస్త ముందుగానే నిర్ణయాలు తీసుకుని ఉంటే తిరుచంగోడు, చిత్తూరు ఉపయెన్నికలు అవసరమయేవి కావు. వృథా ఖర్చు తప్పి ఉండేది. మొన్న మొన్ననే మద్రాసు నగరంలో అంత గొడవ జరిగినప్పటికీ తిరుచంగోడు ప్రజలు డి. ఎమ్. కె అభ్యర్థిని గెలిపించారంటే, పాలకవర్గానికి అదొక చక్కని గుణపాఠం.

ఢిల్లీ ఎర్రకోటవద్ద వతాకోత్సవ సమయంలో ఉపన్యసిస్తూ దేశ రక్షణకోసం ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ, దేశ భద్రతను కాపాడాలనీ, ప్రధాని నెహ్రూ ఉద్బోధించారు. నేడు ఉత్తరసరిహద్దులలో ఏర్పడిన ప్రమాదానికి బాధ్యత ఎవరిది? ప్రజలదా, ఢిల్లీలోని పాలకవర్గానిదా? అక్కడ ఏమి జరుగుతున్నదో మొన్న మొన్నటి వరకూ ప్రజలకు తెలియదు. చైనా దురాక్రమణను కేంద్ర ప్రభుత్వం అతి గోప్యంగా ఉంచింది. పరిస్థితులు మరీ విషమించాక కొంతవరకూ బైట పెట్టింది. ఇప్పుడైనా ప్రజలకు సరియైన సమాచారం లేదు. అంతా అయోమయం. దేశాన్ని రక్షించడానికి ప్రజలెప్పుడూ సిద్ధంగానే ఉంటారు. కాని సరియైన నాయకత్వం లేనిదే ప్రజలు తమ కర్తవ్యాన్ని ఎలా నిర్వర్తించగలరు?

అసమర్థతమూ ప్రజలను ప్రబోధించడంతోనే కాలం పుచ్చుతున్న నాయకులు ఒక్కసారైనా కొత్త పద్ధతిని అవలంబిస్తే బాగుంటుంది. ప్రజలకు అసమానమూ నీతులు గరిపే బదులు, పాలకవర్గం ప్రజలముందు నిలబడి, యింతవరకూ తాము వేసిన తప్పటడుగులను అంగీకరించి తమలోని దౌర్బల్యాలను ఒప్పుకుని యికముందు లోపాలను సరిదిద్దుకుంటామనీ గతాన్ని విస్మరించి కొత్త ప్రయత్నం చేస్తామనీ, చిత్తశుద్ధితో హామీనిస్తే, దేశంలో కొంతలో కొంత చైతన్యం వస్తుంది. నిరంతరం ప్రబోధించే దురలవాటును మానుకుని ప్రజల ప్రబోధాలను వినడం నాయకులు నేర్చుకోవాలి.

దేశరక్షణకు నిశ్చలదీక్ష

బొంబాయి సభలో మీనన్ ఉద్ఘాటన

బొంబాయి ఆగస్టు 16

రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ బొంబాయి విశ్వేశ్వరరావ్‌లో జరిగిన ఒక బ్రహ్మాండమైన స్వాతంత్ర్యదినోత్సవ సమావేశాన్ని సంబోధిస్తూ జాతీయ ఐకమత్యం జాతీయాభివృద్ధి పురోగమనం కొనసాగుతూ తిరిగి ప్రజలు అంతా కాపాడాలని ఉద్ఘాటించారు.

బయటి దేశాలమండి మనకు కలుగుతున్న ప్రమాదాన్ని గూర్చి దీర్ఘంగా మాటలాడి "ప్రజల సుసితిపైనే దేశ రక్షణ ఆధారపడి యుంటుంది. ఎంత బలవంతమైన సైన్యమైనా తోడ్పాటు లేనిదే ఏమీ చేయజాలదు" అని శ్రీ మీనన్ అన్నారు.

ఐకమత్యంతో ఉండి జాతీయ భావనా పేరితులై నప్పుడే శత్రువులు విరుగులను చక్కగా ఎదుర్కొగలుగుతాం. దేశం ఆర్థికంగా పురోగమించినప్పుడు కాదు ఈ జాతీయాభిమానం పుట్టుకురాదు ప్రభుత్వం కూడ దీన్నే వారించేదుకు ప్రయత్నిస్తూ ఉన్నది

ఈ సందర్భంలో శ్రీ మీనన్ గుత్త వ్యాపార సంస్థలను తీవ్రంగా నిరసిస్తూ గుత్త వ్యాపారానికి ప్రభుత్వ వ్యతిరేకత సైద్ధాంతికమైన లేక హేతువిరుద్ధమైన పిట్టదలలవల వచ్చింది కాదు. గుత్త వ్యాపారం వల్ల సమన్యయపూర్వకాభివృద్ధి కుంటుపడుతున్నదనిగ్రహించడంవల్లనూ ప్రమేయ వ్యతిరేకించడం జరుగుతున్నది. గుత్త వ్యాపారం ప్రజాశ్రేయస్సు కంటె లాభాలను గడించుటకే ఎక్కువ ప్రాధాన్యత నిస్తుంది" గుత్త వ్యాపారస్థులు పరిపుత్వ విధానాలను వ్యతిరేకించుట పత్రికలలో కనబడుతూనే ఉన్నది.

దేవరక్షణ ఉండుట మొత్తం సంఘానికే ప్రమాదకరం. ప్రపంచం సగం స్వతంత్రంగానూ సగం అస్వతంత్రంగానూ ఉండేందుకు ఎట్లా వీలు లేదో అదే విధంగా ఒక జాతిలో సగం మంది ధనికులూ తక్కిన సగం పేదవారుగానూ ఉండేందుకు వీల్లేదు అని శ్రీ మీనన్ అన్నారు

ఈ ఆర్థిక అసమానత్వాన్ని రెండు విధాలా తొలగించవచ్చు. ఆహారోత్పత్తులను పెంచుట అందులో ఒకటి వ్యవసాయంమీద ఆధారపడే వారిలో సగం మందిని పరిశ్రమల వైపు మళ్ళించుట రెండోది. దీన్ని సాధించేందుకే ప్రభుత్వం అన్నివిధాల యత్నించుతున్నదని వారన్నారు.

వ్యాపారస్వాతంత్ర్యం పొందిన తరువాత పదునైన దేండ్ల జాతి పరిస్థితిని సమీక్షిస్తూ పురోగమించేందుకు జాతి యత్నించుతూనే ఎంతో విజయాన్ని అది సాధించింది. గతంలో వందలాది జనులు కరువువల్ల ప్రతి సంవత్సరమూ మరణిస్తూ ఉండేవారు. ఇప్పుడు దాదాపుగా అటువు లేకుండా వుందని నిరాటంకంగా చెప్పవచ్చు అని వారన్నారు.

స్వాతంత్ర్యానికి పూర్వం ప్రతిసంవత్సరం పదున్నర కోట్లమంది మలేరియా బాధ పడుతూండేవారు కాని ఇప్పుడది పూర్తిగా నిర్మూలించడం జరిగిందని చెప్పవచ్చు.

ఆహారోత్పత్తులు చాలావఱకు పెరిగాయని వారన్నారు పరిశ్రమ వత్సరమూ ఆహారోత్పత్తులు ఇప్పుడు నాలుగు కోట్ల టన్నులు ఉన్నాయి. ఇంకా ఆహారం కొరవడియే ఉన్నదంటే దేనికారణం మేమంతా పట్టణాల్లో అధిక సంఖ్యాకులకు కొనుగోలుశక్తి తక్కువ ఉన్నది కొందరుమాత్రం ఆహారాదులను కొని వేసి వాని నిలువలను దాచియుంచగలగుతున్నారు. అని శ్రీ మీనన్ అన్నారు.

పరిపుత్వ అభివృద్ధికొఱకు పరిపుత్వ శాంతి అవసరాన్ని నొక్కివక్కారు.

పరిపుత్వ విదేశ విధానంపై బయలు దేరుతున్న విమర్శలను గూర్చి మాటాడుతూ తాను విమర్శలకు వ్యతిరేకి కాకున్నప్పటికీ పరిహాస్యం తగదాలను గూర్చిన పరిపుత్వ విధానంపై ప్రస్తుతం జరుగుతున్న విమర్శలు దేశానికి హానికరమైనవనీ రక్షణ మంత్రి అభిప్రాయపడ్డారు

విమర్శకులు సైనిక రహస్యాలను బయటపెట్టే ప్రయత్నాలు చేయుచున్నారు కొందరు ప్రధానినెహ్రూను దేశగౌరవాన్ని భంగపరుస్తున్నారనికూడా అంటున్నారు. ఇలాంటి విమర్శలు హానికరాలు అనడంవల్లనే ప్రధానమంత్రి తాను దేశగౌరవాన్ని అమ్ముతున్నామని భావిస్తున్న సమస్యలెవ్వరినీ సరాసరిగా కొనడంతో ప్రశ్నించారని అన్నారు. అందువల్ల ప్రజలందరూ నోటికి వచ్చినట్లు మాటాడుటవల్ల కలిగే ప్రమాదాలను గుర్తించి జాతిని పటిష్టంచేసే దాని పురోగతి కొరకు స్వార్థాన్ని విడవాలని అన్నారు.

మనలో స్నేహంగా ఉండిన చైనా సమ్మతిలేకుండా లేనంత మాత్రాన భారతదేశపు రోగంకంటె భయంకరంగా ఉండే చికిత్సకు ఎందుకు పూనుకోవాలి అని ప్రశ్నించారు

చైనా తన ప్రస్తుత చర్యలవల్ల భారతదేశపునకేకాక స్వయంగా తనకు కూడ నష్టాన్ని కలిగించుకొన్నది. ఏతే కొందరు కోరినట్లు సంప్రదింపులకై అన్నిమార్గాలను పరిచివేస్తేందుకు కాని తటస్థ విధానాన్ని మార్చుకొనేందుకు కాని అవసరంలేదని వారన్నారు

వారి గౌరవార్థం స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో నాలు పౌరుల సమూహం అంతర్జాతీయ సహృద్భావన కేంద్రం పౌర సంక్షేమ సమితి మహారాష్ట్ర మైత్రీసంఘం బొంబాయి పౌరుల నీరు ఇచ్చిన విందులో మాట్లాడారు. బొంబాయి విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ వి. ఆర్. భాగ్వత్కర్ అధ్యక్షత వహించారు.

దేశ గౌరవానికి భంగం జరుగకుండా ఉన్న తరుణం పరిహారం ఎగాదా పరిష్కారానికి శ్రీ నెహ్రూకు స్వేచ్ఛ ఉండాలని కోరిన కోర్కెను శ్రీ మీనన్ సమర్థించారు. శ్రీ నెహ్రూ ప్రజాస్వామ్యవాదియే ఏవా పరిస్థితులు ఒత్తిడి వల్ల తమ మామూలు పద్ధతికి విరుద్ధంగా వారిట్లా కోరాల్సి వచ్చిందని వారన్నారు. (పి. టి. ఐ)

ఇరియన్ ఒప్పందంపై సంతకాలు

(1 వ పేజీ తరువాయి)

నందుకు సుఖాంధియో ఉఖాంట్‌ను అభినందించారు

ఒప్పందం అమలు జరగటంపైననే ఈ ప్రదేశంయొక్క భవిష్యత్తులో చారిత్రక తీర్పు ఆధారపడి ఉంటుందని డచ్ ప్రతినిధి వాకీరియోజప్ అన్నారు.

వారు ముగురు మధ్యవర్తిగా కృషి చేసిన అమెరికన్ రాయబారి ఎల్స్‌వర్త్ బంకర్‌ను అభినందించారు. ఇండోనీషియన్ పాలెండి విద్యాలాచారు పరస్పరం అభినందించుకొన్నారు.

ఈ సందర్భంలో మొత్తం 12 వ్యాఖ్యలపై సంతకాలు జరిగాయి. తక్షణమే యుద్ధ విరమణ పరిపాలనాధికారం బదిలీపై కార్యక్రమ ఖర్చులు ఉభయ దేశాలు సమంగా భరించాలనే ఒప్పందాలు వీటిలో ముఖ్యమైనవి

డాక్టర్ సుఖాంధియో డాక్టర్ వాకీరియోజప్ ఉఖాంట్ ఎల్స్‌వర్త్ బంకర్ ఈ ఒప్పందాల సుసాయిదాలను రూపొందించారు.

ఇండోనీషియన్ డచ్ నివుణులు ఒప్పందాలకు తుదిరూపు కల్పించారు.

ఒప్పందంలోని ముఖ్యాంశాలు

ఒప్పందంలోని ముఖ్యాంశాలు ఈ దిగువ వాటిని అభిజ్ఞ దౌత్యవర్గాలవారు పేర్కొంటున్నారు

వచ్చే అక్టోబర్ 1వ తేదీన హాలెండ్ న్యూ గినీ పరిపాలనాధికారాన్ని ఇండోనీషియాకు అప్పగించాలి.

వచ్చే మే నెల 1వ తేదీన ఇండోనీషియాకు అధికారాన్ని ఇండోనీషియాకు అప్పగించాలి

1969లో ఇండోనీషియా సమితి సహాయంతో ఇరియన్‌లోని పాపువాన్ ప్రజలు స్వతంత్ర ప్రభుత్వ పాలన కింద ఉంటారో స్వేచ్ఛను కోరుకొంటారో తెల్పుకొనేందుకు తగిన జనాభ్యాసేకరణ జరపాలి. ప్రస్తుతానికి అక్కడ ఉన్న 8 వేల మంది సైనికులను డచ్ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి వారి స్థానంలో 1000 మంది సమితి సైనికులు 2 వేల మంది ఇండోనీషియా సైనికులు ఉండాలి

1949 లో హేగ్ రౌండ్ టేబుల్ సమావేశ నిర్ణయాలను పురస్కరించుకొని మూడు ఇండియా దీవులను ఇండోనీషియాకు అప్పగించారు కాని ఇరియన్‌పై చర్చలు జరపాలని అప్పట్లో పరిశీలించటం జరిగింది.

ఇరియన్ తమదేనని అవసరమైతే బలప్రయోగానికైనా సిద్ధమేనని అధ్యక్షుడు సుకర్నో గత డిసెంబర్ నెలలో ప్రకటించారు (ఎ. పి.)

శ్రీపి.ఆదినారాయణగుప్త షష్టిపూర్తి మహోత్సవం

గుంటూరు, ఆగస్టు 16

ప్రముఖ కాంగ్రెసు కార్యకర్తలు సంఘ సంస్కారులు అయిన శ్రీ పి ఆదినారాయణగుప్త గారిని వారి షష్టిపూర్తి సందర్భంలో నగరంలోని కొందరు పెద్దలు సత్కరించటం జరిగింది. శ్రీ కలూరి చంద్రమౌళి అధ్యక్షత వహించారు. శ్రీ మద్ది సుదర్శనం స్వాగత వలాబాలు పలికారు.

విధ్వంసక చర్యలకై పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో శిక్షణ

ఇటీవల పట్టుబడ్డవారు ఒప్పుకొన్నట్టు రాజ్యసభలో నెహ్రూ వక్కటన

న్యూఢిల్లీ ఆగస్టు 16

విధ్వంసక చర్యలను కొనసాగించటంలో యుద్ధవిరమణ రేఖకు అవతల పాకిస్తాన్ ప్రాంతంలో శిక్షణ పొందినట్లు కాశ్మీర్ ఇటీవల అరెస్టయిన కొందరు ఒప్పుకొన్నట్లు ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సందర్భంలో వివరించారు.

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ విద్వంసకార్యాలలో శిక్షణ ఇచ్చే 500 శిబిరాలున్నాయని. కొందరు అమెరికన్ అధికారులు ఇటీవల వాటిని సందర్శించారని కేంద్ర ప్రభుత్వానికి తెలుసా అని శ్రీ ఎ. యమ్. జోషీ ప్రశ్నించగా ప్రధాని నెహ్రూ పై విధంగా సమాధానమిచ్చారు.

విధ్వంస చర్యల నిర్వహణలో పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని వారు శిక్షణ పొందుతున్నారనేది లోకవిదితమని. ఇటీవల కాశ్మీర్ అరెస్టయిన కొందరు ఆ విషయాన్ని ఒప్పుకొన్నారని. వాని ఆశిక్షణ శిబిరాలెన్ని ఉన్నదీ తనకు తెలియదని ప్రధాని నెహ్రూ వివరించారు.

ఈ నెల 9వ తేదీన రెండు పాకిస్తాన్ సైనిక దళాలు యుద్ధ విరమణ రేఖదాటి భారతీయ పౌరులైన పశువులపైన కాల్పులు జరిపారని ఆత్మరక్షణార్థం ఆ భారతీయ పౌరులు ఎదురు కాల్పులు జరిపారని ఇంతలో భారత గస్తీ దళాలు ఆ ప్రాంతానికి రాగా పాక్ సైనికులు వెనుతిరిగి పోయారని శ్రీమతి లక్ష్మీమీనన్ వివరించారు. ఈ సంఘటన పాంచ్‌బేర్ వాయవ్యంగా ఐదు వందల మైళ్ళ దూరాన జరిగింది.

అదేరోజున అక్కడికి నాలుగుమైళ్ళ దూరాన ఉన్న మరో పోట కొందరు పాకిస్తాన్ పౌరులు కత్తెరతోనూ పశువులు మేపుకొంటున్న భారతీయ పౌరులపై కాల్పులు జరిపారు అని పాక్ సైనికులు భారత గస్తీస్థావరంపై కాల్పులు జరిపారు. భారత సైనికులు తిరిగి కాల్పులు జరిపారు ఈ రెండు సంఘటనలపై సమితి పరిశీలకులకు వివరాలు తెలియచేయటం జరిగిందని శ్రీమతి లక్ష్మీ మీనన్ వివరించారు. (యు ఎన్. ఐ)

కమ్యూనిస్టుపార్టీ నేషనల్ కౌన్సిల్ సమావేశం చర్చలు

హైదరాబాదు ఆగస్టు 16

ఈ నెల 14 వ తేదీ నుండి ఇచ్చట పారంభమైన భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ కౌన్సిల్ ఏడుదినాల సమావేశంలో ఇండియా చైనా సరిహద్దు సమస్య నేటి పరిస్థితి అనే విషయంపై చర్చలు జరుగుతున్నవని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజ. ఎం.ఎస్. నంబూద్రిపాద్ పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

డాక్టర్ అసఫ్ అలీ మరణానికి ఒక సంతాప తీర్మానం అంగీకరించారు. రోడ్సు విచారణలో రవ్వన్ రోడ్సు యాత్రీకులు కిటికీలకు పారిపోవటం విషయానికి రష్యా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘానికి అభినందనలు పంపారు. ఆ తరువాత రష్యా కమ్యూనిస్టుపార్టీ 22వ సమావేశపు తీర్మానాలు చర్చకు వచ్చాయి. దీనిపై చర్చ నిన్న వగటి వరకూ జరుగుతూనే ఉండినది. ఇంతవరకు శ్రీయుతులు రూపెళ్ళ గుప్త పి. మందరయ్య హీరేన్ ముఖర్జీ జడ్ ఎ. అహ్మద్ వీరేన్ చౌధరి శంకరయ్య ఉన్నారు. రాజ కే. టి. అంగమణి దినకర్ మెహతా మాట్లాడారు

చర్చల పర్యవసానాన్ని గూర్చి పత్రికాగోష్ఠిలో "మేము సామాన్యమైన చర్చలు జరిపాము. ఈ విషయంలో విశాలమైనదికూడా. దాని కెన్నో రూపాలున్నాయి పత్రికలకు ఒక దృక్పథం ఉన్నది" అని వారన్నారు.

మూడో సాధారణ ఎన్నికలూ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ్‌ఘోష్ మరణం వీనిమీద తీర్మానాలు సి.పి.యస్.యు. 22 వ సమావేశపు తీర్మానాలపై చర్చలో అలస్యం అయిగుతున్నదని కొన్ని ప్రశ్నలకు వారు సమాధానమిచ్చారు పార్టీలో శేవాభిప్రాయాలు ఉన్నాయని కొందరు పత్రికలు వ్రాశారు అనుకూలంగానూ మరికొందరు రష్యాకు అనుకూలంగానూ ఉన్నారనే వదంతులపై వాకు వ్యాఖ్యానించాల్సిందేమీలేదు"ని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

కాలనిర్ణయ సూచిప్రకారం 22 వ కాంగ్రెసు తీర్మానాలకు ప్రతిపక్ష స్థానమున్నూ పార్టీ వ్యవస్థకు సంబంధించిన విషయాలకు ద్వితీయసవరణమున్నూ కేటాయించారు. ఐతే విషయ పరిమితి ఖర్చుతకు కాని ప్రాధాన్యతకు కాని ఈ కేటాయింపులో ఏమి సంబంధం లేదని ప్రధాన కార్యదర్శి తెలిపారు

(సి.టి.ఐ.)

రాజమండ్రి మండుల వర్తక సంఘ సమావేశం

[ఆంధ్రభూమి ప్రతినిధి]

రాజమండ్రి ఆగస్టు 16

రాజమండ్రి మండులవర్తక సంఘ వార్షిక సమావేశం శ్రీ బలభద్రి వెంకటరావుగారి భవనంలో జరిగింది. నాడు కాకినాడ జిల్లా వైద్యశాఖాధిపతి డాక్టరు పొన్నాడ వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. మండుల వ్యాపారం చేసేవారూ, వైద్యులూ అన్యోన్య సహకారంతో మెలగాలని వర్తకులు వినలైన మందులు ఒక నిర్ణీత ధరకు ప్రజలందరకూ అందుబాటులో వుండేటట్లు అమ్మాలని డాక్టర్ వెంకటేశ్వరరావు ఉద్బోధించారు. కార్యదర్శి వివేదిక గత సంవత్సరపు జమాఖర్చుల లెక్కలూ ఆమోదింపబడిన తర్వాత రానున్న సం॥కు యీ క్రింది వారు కార్య నిర్వాహకులుగా ఎన్నికైనారు. శ్రీ కాకి మూరి చిన్నయ్య [అధ్యక్షుడు] శ్రీ పగిళ్ళ పాటిగపి రావు [కార్యదర్శి] శ్రీ మండవల్లి వెంకట సుబ్బారావు [సంయుక్త కార్యదర్శి] శ్రీ బలభద్రి సూర్యనారాయణ [కోశాధికారి]

చిత్తూరు పార్లమెంటు ఎన్నికలో కాంగ్రెసును బలపరచండి

చేనేత పనివారికి శ్రీ జి కోటయ్య విజ్ఞప్తి

ఏలూరు ఆగస్టు 16

చిత్తూరు పార్లమెంటు ఉపఎన్నికలో చేనేత ప్రజలు కాంగ్రెసు అభ్యర్థిని బలపర్చవలసినదని ఆంధ్ర రాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ జి. కోటయ్య యీ విధంగా విజ్ఞప్తి చేయుచున్నారు.

"చేనేత పరిశ్రమ రక్షణకై ప్రతి సంవత్సరం కాంగ్రెసు ప్రభుత్వం కోట్ల కొలది రూపాయలు ఖర్చు పెడుతూ వుంది. దేశం నలుమూలలా. విదేశాలలో చేనేత వస్త్ర విక్రయశాలలు తెరచింది. సహకార పద్ధతులపై నూలు మిలులకు అనుమతించింది. తక్కువ శాలంలో ఎక్కువ బట్టను వుత్పత్తి చేయు నూతన పరికరములకై అన్వేషణ జరిపిస్తూ వుంది. చేనేత ప్రజలకు సహకార పద్ధతులపై వరతి వాడలు నిర్మిస్తూ వుంది. ఈ రీతిగా కాంగ్రెసు ప్రభుత్వం చేనేత ప్రజలకు సహాయ సంపత్తులను అంద జేస్తూవుంది.

కాంట్టి చిత్తూరు పార్లమెంటు నియోజక వర్గమున జరుగు ఉపఎన్నికలో చేనేత ప్రజలంతా కాంగ్రెసు అభ్యర్థిని బలపర్చి కాంగ్రెసుకు అఖండ విజయము చేకూర్చవలసినదిగా విన్నవించుచున్నాను."

ఉస్మానియా యూనివర్సిటీలో అమెరికన్ ప్రొఫెసర్

హైదరాబాదు ఆగస్టు 16

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అమెరికన్ సాహిత్య చరిత్ర బోధించటానికి మిన్నెసోటా యూనివర్సిటి ప్రొఫెసర్ డాక్టర్ గ్యురియన్ ఇక్కడికి వచ్చారు.

వీరిక్కడ రెండు మూడు సంవత్సరాల పాటు ఉంటారు. ఈయన పోస్టు గ్రాడ్యుయేటు విద్యార్థులకు అమెరికన్ సాహిత్యం అమెరికన్ చరిత్ర బోధిస్తారు. అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు కూడా అమెరికన్ చదువులలో ఒక కోర్సును రూపొందించాలని వీరు అనుకొంటున్నారు. ఈ కోర్సులో అమెరికన్ కళలు శాస్త్రాలు సాహిత్యం సిద్ధాంతం రాజకీయ ఫ్రేమ్ పరిణామం వగైరాలు నేర్పుతారు. అమెరికాను గురించి సమగ్రమైన తెలివిని కల్గించటం దీని ఉద్దేశ్యం.

డాక్టర్ గ్యురియన్ చదువులో పి హెచ్. డి. డిగ్రి గడించిన విద్యావేత్త. పాటు సంవత్సరాలు మిన్నెసోటా యూనివర్సిటీలోను అంతకు ముందు నాలుగు యూనివర్సిటీలలోను అధ్యాపకులుగా పనిచేశారు. వీరికి ఇండియా అంటే గొప్పఆసక్తి. అమెరికాలో చదువుకొంటున్న ఇండియా విద్యార్థులు కొందరితో వీరికి చిన్నహిత పరిచయం ఏర్పడింది. ఈ రెండు యూనివర్సిటిలలో చాలామంది ఇండియా విద్యార్థులున్నారు.

డాక్టర్ గ్యురియన్ అమెరికాలో తాను చదివిన అనేక చాటశాలలు వేయిస్తుంటేవారు. ఉస్మానియాలో కూడా ఇట్లా చేయాలనుకొంటున్నారు.

ఆయన వెంట భార్య ఇద్దరు పిల్లలు కూడా వచ్చారు. శ్రీ గ్యురియన్ మానవశాస్త్రం (యాంత్రపాలజీ) అంటే ఆసక్తి మెడు ఆసియాలో దూరంగంలో ప్రత్యేక కృషి చేయాలనుకొంటున్నారు

లడఖ్‌లో 12 వేల మైళ్ళ మేర చైనా దురాక్రమణ

రాజ్యసభలో ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 16

లడఖ్ ప్రాంతంలో 10 వేల నుంచి 12 వేల చదరపు మైళ్ళ మేర చైనా ఆక్రమణ ఆక్రమణలోఉన్నదని ప్రధాని నెహ్రూ రాజ్యసభలో సభ్యుడు శ్రీ వి. యమ్ లోర్డియా ప్రశ్న కు లిఖిత రూపంలో ఇచ్చిన సమాధానంలో ప్రధాని నెహ్రూ వివరించారు.

లడఖ్ సైనిక పరిస్థితి తదితర కారణాలవల్ల చైనా ఆక్రమణంగా ఆక్రమించిన ప్రాంతం విస్తీర్ణాన్ని ఇదమిత్థమని చెప్పటం సాధ్యపడదని ప్రధాని నెహ్రూ వివరించారు

దురాక్రమణ విస్తృతం కాకుండా నిరోధించటానికి చర్యలు గైకొన్నామనీ కాని వారింతకుముందే ఆక్రమించిన స్థానాలనుంచి చైనా సైనికులు ఉపసంహరణ జరగలేదనీ ఆయన అన్నారు గత మూడేండ్లలో 800 నుంచి వెయ్యి మైళ్ళ మేరలో చైనా కొత్తగా గస్తీ స్థావరాలను నిలబెట్టినదని. కాని ఈ ప్రాంతంలో ఇండియాకూడా స్థావరాలు ఉన్న దువల్ల ఆయా స్థావరాల మేర మినహా చైనా కొత్తగా ఆక్రమించుకొన్న దేమీ లేదనీ ఆయన వివరించారు. (పి. టి. ఐ)

హిందూస్థాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీకి బహుమతి

న్యూఢిల్లీ, ఆగస్టు 16

ప్రభుత్వ రంగంలో నిర్వహిస్తున్న పరిశ్రమలలో నైపుణ్యాన్ని చూసినాగా కృషి చేసిన పరిశ్రమలకు నిన్న కేంద్ర కాడిమ్మ పరిశ్రమల మంత్రి శ్రీ కె. పి రెడ్డి బహుమతులను ప్రదానం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పరిశ్రమలలో హిందూస్థాన్ యంత్రపరికరాల కర్మాగారం బెంగుళూరు ఉత్తమమైనదానిగా ఎన్నికచేసి ఒక రజతపతకాన్ని కంచు పీఠంలను బహుకరించారు.

గణనీయమైన కృషికి ఒక ప్రశంసా పత్రాన్నీ కూడా దీనికి బహుకరించారు. పశ్చిమ బెంగాల్‌లోని హిందుస్థాన్ కేబుల్ ఫ్యాక్టరీ పింప్రీలోని హిందుస్థాన్ ఆంటిబయోటిక్ ఫ్యాక్టరీ బెంగుళూరులోని టెలిఫోన్ ఇండస్ట్రీస్ హిందూస్థాన్ ఇన్‌సెక్టిసైడ్స్ (ఢిల్లీ) హిందూస్థాన్ మిస్ యార్న్ (విశాఖపట్నం నోవా ఫ్రాండ్రీలకు కూడా ప్రశంసాపత్రాలు లభించాయి.

హిందూస్థాన్ యంత్ర పరికరాల కర్మాగారం తరపున బహుమతులను హెచ్. యం. టి. వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీయుతులు హెచ్ ఆఫర్ ఖాన్ సి. వి. గురవ్వలు స్వీకరించారు

ఈ బహుమతి ప్రదానోత్సవంలో కేంద్రమంత్రులు లాల్ బహాదూర్ శాస్త్రి డాక్టరు సుశీలానయ్యర్ నిత్యానంద కనుంగోలు యింకా యితర పార్లమెంటు సభ్యులు ప

దేశంనల్దుచెరగులా స్వాతంత్ర్యదినోత్సవాలు

(వ పేజీ తరువాయి)

త్సవ సందర్భంలో దాదాపు అందరు పరిపాలకులు రాష్ట్రాలలోను జరిగిన స్వాతంత్ర్య దినోత్సవపు వేడుకలలో విశేష.

తిరువాన్కూరు కొచ్చిన్ లలో కొన్ని పార్టీ శాఖలలోను మలబారు ఆంధ్ర మధ్య ప్రదేశం అనుబంధాలలో ఉంది.

రాజధాని నగరం తిరువేంద్రంలోని జిల్లా విద్యాసంస్థలలోని స్వాతంత్ర్యదినపు వేడుకలు ఉత్సవాలు సైనిక కవాతులు అత్యంత వైభవంగా జరిగాయి ఈ సందర్భంలో కాలిట్ లో జరిగిన సైనిక కవాతుత్సవంలో గవర్నరు శ్రీ పి. వి. గిరి ప్రసంగిస్తూ దేశ పేదరికం ప్రజలందరి సమస్యలు రాష్ట్రపోయాలని వారిని విజ్ఞప్తి చేశారు

తిరువేంద్రంలో ముఖ్యమంత్రి శ్రీ పట్టం థాను పి శ్రీ నైనిక పోలీసు యస్ పి సి దళాలు సమర్పించిన సైనిక వందనాన్ని స్వీకరించారు

ఐకమత్యం కృషి కార్యాలవల్లనే దేశాన్ని అన్ని రంగాలలో వృద్ధి చేయటానికి సాధ్యమవుతుందని ఈ సందర్భంగా ప్రసంగిస్తూ శ్రీ పిళ్ళై అన్నారు

అన్ని ముఖ్య కేంద్రాలలో బడిపిల్లలకు మిఠాయిలను పంచి పెట్టారు. పేదలకు అన్నదానం కూడా జరిగింది

మద్రాసు

దక్షిణ ప్రాంతంలో కొన్ని వర్గాలు దేశ ఐకమత్యాన్ని భంగపరిచే విధంగా దేశ విభజనను కోరుతున్నందున్న ఈ రకమ విద్రోహ శక్తులను నిర్మూలన చేసే బాధ్యత ఈ ప్రాంత లోని ప్రజలపై అధికంగా ఉంది అని ఇక్కడ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో మెరీనా బీచ్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ అన్నారు.

హింసాత్మక చర్యల కొడిగట్టి ప్రజలలో భయాందోళనలు రేకెత్తించి ఇటువంటి విద్రోహ శక్తుల చర్యలను నిర్వీర్యం చేయటానికి సాధ్యతాయితమైన ప్రభుత్వం చూస్తూ సహించదు అని ఆయన హెచ్చరించారు.

దేశ ఆర్థిక అభివృద్ధికై జరుగుతున్న ప్రయత్నాలలో ఉత్పన్నమవుతున్న సమస్యలను అదేవరగా పరిష్కరించే విధంగా ప్రతిపక్షాల సహకారాన్ని విమర్శించే అవసరం ఉందని విమర్శించారు.

గోవా

పాలుగు దశాబ్దాల పోర్చుగీసు పాలనను డి విముక్తి చెందిన గోవా ప్రజలు 15వ భారత స్వాతంత్ర్య దినోత్సవ లో భాగస్వాములై అత్యంత దిగ్విజయవంతంగా సాహసతో స్వాతంత్ర్య దినోత్సవపు వేడుకలను చేసుకొన్నారు

ప్రధాన ప్రభుత్వ సచివాలయభవనముందు గోవా డయ్యూ డామన్ లెఫ్టినెంటు గవర్నరు శ్రీ టి. శివశర్మ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు.

సివిల్ అండ్ మిలిట్రీ గవర్నర్ పతాకాన్ని ఎగుర వేశారు. అనంతరం సైనిక వందనాన్ని స్వీకరించారు

ఈ సైనిక వందనం కవాతులలో ఒరిస్సా మిలిటరీ పోలీసు దళాలకు చెందిన పటాలాలు రిజర్వు పైర్ బిగేడుదళాలు యస్ పి సి. దళాలు పాల్గొన్నాయి

గోవా లో డిప్యూటి ముఖ్యమంత్రి శ్రీ విశేన్ మిశ్రా సైనిక వందనాన్ని స్వీకరించారు

ఇతర మంత్రులు జిల్లా ప్రధాన కార్యాలయాలవద్ద జరిగిన ఉత్సవాలలో పాల్గొన్నారు.

లక్నో

పశ్చిమంచలో సామ్రాజ్య వాదం మీద పాగువున్న పోరాటాలకు మహాత్మాగాంధీ స్వాతంత్ర్యం కొరకు జరిపిన అహింసా పోరాటం నాయకత్వం వహిస్తున్నది. స్వాతంత్ర్యాన్ని సాధించి ఐక్య రాజ్య సమితిలో సభ్య రాజ్యాలుగా ఉన్న అనేక దేశాలను అహింసా పోరాట విజయ చిహ్నాలుగా మనం చూస్తున్నాము అని యు పి గవర్నర్ శ్రీ విశ్వనాథ దాస్ అన్నారు

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సందర్భంలో ఆయన పై విధంగా అన్నారు పాఠశాలల పిల్లలకు మధ్యాహ్న ఉచిత భోజన సౌకర్యం పథకానికి కూడా ఆయన ప్రారంభోత్సవం చేశారు

బీహార్

పాట్నాలో నిన్నటి వర్షపు జల్లులను కూడా లెక్కచేయకుండా వేలాది స్త్రీలు పురుషులు పిల్లలు రకరకాల దుస్తులు ధరించి గాంధీ మైదానంలో జరిగిన స్వాతంత్ర్యోత్సవపు సైనిక కవాతులకు హాజరై చానిని తిలకించారు.

ముఖ్యమంత్రి శ్రీ బినోదానంద్ ఝా జాతీయ గీతాన్ని ఖ్యాండు వాద్యల మధ్య ప్రజల హర్షధ్వానాల మధ్య త్రివర్ణ జాతీయ పతాకము ఆవిష్కరించారు అనంతరం సైనికులు పోలీసు యస్ పి. వోలంగార్డ్ దళాలను జిపు కారులో తిరిగి పరిశీలించారు.

వెనుకగా ఈ దళాలు సమర్పించిన సైనిక వందనం స్వీకరించారు.

ఈ ఉత్సవానికి మంత్రులు హైకోర్టు జడ్జీలు. అసెంబ్లీ స్పీకర్లు. కౌన్సిల్ అధ్యక్షులు ఇంకా పలువురు సభ్యులు హాజరై నారు.

1956 సంవత్సరంలో పోర్చుగీసు పాలకుల చేతిలో కాల్పులు జరుపబడిన జాతీయ కార్యకర్త శ్రీ సత్యేంద్ర కాయ్ మాజీ పోర్చుగీసు గవర్నరు కారతిపై నికలకు గత డిసెంబరులో

లోనిన చోటులో జాతీయపతాకాన్ని ఎగుర వేశారు.

ఉదయం ప్రజలందరూ ఊరేగింపుగా దామన్ గంగానది వద్దకు గి అక్కడ సూర్యతీరాలా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జి బాయ్ జాతీయ జెండాను ఎగుర వేశారు దాన్ని తీసి వారు. ఈ ఉత్సవంలో కొంబాయిలోని పీ. పి సి అర్నల్ పత్రికల సంపాదకులు ఎ. బి. వాజపాయ్ కూడా పాల్గొన్నారు

అర్థరాత్రి శ్రీ వాయక్ శ్రీ పి యు దళాలతో వాయక్ త్వాన్ పార్టీ లిట్లతో ఊరేగింపుగా పట్టణం నలుమూలలా తిరిగారు

మణిపూరు

ఇంఫాల్ లో మణిపూర్ చీఫ్ కమీషనర్ అస్సాం రైఫిల్స్ గార్డ్సులో పాలన అస్సాం రైఫిల్ దళంలోని పటాలాలు సమర్పించిన సైనిక వందనాన్ని స్వీకరించారు

ముందుగా ఆయన తివ్ల జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు వందలాది ప్రజలు హాజరై నారు

వివిధ రంగాలలో కృషి చేసిన అధికారులకు ప్రముఖులకు పతకాలు పత్రాలను ఈ సందర్భంలో బహూకరించారు

నాగా విద్రోహులతో ధైర్య సాహసాలతో పోరాడిన సుబేదార్ ఇంగోబీసింగుకు మణిపూర్ రైఫిల్ దళం రాష్ట్రపతి పోలీసు పతకాన్ని బహూకరించారు

ప్రభుత్వ భవనాలపైన. ఇతర గృహాలపైన జాతీయ పతాకాలను ఎగుర వేశారు

జయపూర్

రాజస్థాన్ గవర్నర్ డాక్టరు సంపూర్ణానంద్ సచివాలయముందు ఉన్న లాన్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడంతో ఇక్కడ స్వాతంత్ర్యోత్సవాలు ప్రారంభమైనాయి ఆయన సైనిక వందనాన్ని స్వీకరించారు

అనంతరం గవర్నరు రాజస్థాన్ పోలీసు శిక్షణ విభాగపు జనరల్ శ్రీ గోవర్ధన్ కు మరో తొమ్మిదిగి మంది పోలీసు అధికారులకు జవాన్లకు రాష్ట్రపతి పోలీసు పతకాలను బహూకరించారు విద్యార్థులు కవాతు ప్రదర్శనలతో ఈ ఉత్సవం ముగిసింది.

పటణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యాన ఏర్పాటైన సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఒరిస్సా

ఒరిస్సా అంతటా పతాకసమయాన జరిగిన ఊరేగింపులతోను కవాతులతోను 15 వ స్వాతంత్ర్య దినోత్సవాలు ప్రారంభమైనాయి

రాజధాని భువనేశ్వర్ లో పోలీసు సెంటెనరీ గ్రౌండులో వేలాది ప్రజలు ముఖ్యమంత్రి శ్రీ బిజయ్ పట్నాయక్ త్రివర్ణ జాతీయ జెండాను ఎగుర వేశారు. అనంతరం సైనిక వందనాన్ని స్వీకరించారు

ఈ సైనిక వందనం కవాతులలో ఒరిస్సా మిలిటరీ పోలీసు దళానికి చెందిన పటాలాలు రిజర్వు పైర్ బిగేడుదళాలు యస్ పి సి. దళాలు పాల్గొన్నాయి

కటక్ లో డిప్యూటి ముఖ్యమంత్రి శ్రీ బిరేన్ మిశ్రా సైనిక వందనాన్ని స్వీకరించారు

ఇతర మంత్రులు జిల్లా ప్రధాన కార్యాలయాలవద్ద జరిగిన ఉత్సవాలలో పాల్గొన్నారు.

అస్సాం

"సర్వసంపన్నమైన బలవత్తర రాష్ట్రంగా అస్సాంను చేయాలని ముఖ్యమంత్రి శ్రీ బిమల ప్రసాదు చాలిహా ఇక్కడ గౌహతి స్టేడియంలో జరిగిన స్వాతంత్ర్యోత్సవాలలో ప్రసంగిస్తూ అన్నారు.

ముందుగా ముఖ్యమంత్రి చాలిహా పరేడ్ వేదికపై నలుగురు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కెప్టెన్ జాతీయ జెండాను ఎగుర వేస్తుండగా బ్యాండు వాద్యం జాతీయగీతమాలాపించింది.

"భారతదేశపు ఈశాన్య రాష్ట్రమైన అస్సాంలోని ప్రభుత్వ సమాచారశాఖ ఇక్కడ ఏర్పాటుచేసిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు.

పశ్చిమ బెంగాల్ అభివృద్ధికి రాష్ట్రంలోని అన్ని పార్టీలు తగు సహాయ సహకారాలను అందచేయాలని. దీనికి మామవకాశాలన్ని అంగీకరిస్తాయని ఆశిస్తున్నానని అన్నారు.

వేటి ఉదయం కలకత్తాలో ప్రజలు ఊరేగింపులుగా వెళ్ళి బాంక్‌పూర్ వద్దనున్న గాంధీఘాట్ పై పుష్పగుచ్ఛాలను ఉంచారు. బడిపిల్లలకు ఆస్పత్రిలోని రోగులకు మిఠాయి పంపకం జరుగుతూ అవిష్కరణోత్సవాలతో అత్యంత వైభవోపేతంగా స్వాతంత్ర్యోత్సవాలు ఇక్కడ జరిగాయి

సాంతంత్ర్యదినోత్సవ సందర్భంగా కలకత్తాలో అన్ని పార్టీలకు చెందిన రాజకీయ ఖైదీలను నిన్న ఉదయం జైళ్ళనుండి విడుదలచేశారు.

12 18 సంవత్సరాల శిక్షలను అనుభవిస్తున్న 25 మంది దీర్ఘకాల ఖైదీలు కూడా విడుదలయిన వారిలో ఉన్నారు.

వర్షపుజల్లు పడుతున్న కారణంగా కవాతు ప్రదర్శనం విద్యుద్దీపాలంగాణలు లేనప్పటికీ ప్రజలు వీధులలో ఉత్సాహంగా తిరుగుతునే ఉన్నారు.

కమ్యూనిస్టు పార్టీతాకు విడుదలయిన కాంగ్రెసేతర ఖైదీలకు స్వాగతమావేగంగా అలంకరించారు.

పోలీసు అధికారులు రక్షణ దళాలు నిరాయుధ రక్షణలో నిస్తున్న ప్రజలని అభినందిస్తూ మాట్లాడారు

వాగాలాండ్ పరిపూర్ణమైన రాష్ట్రంగా రూపొందాలన్నా వాగా ప్రజలు ప్రజలుగా బతకాలన్నా వాగా ప్రజలంతా హృదయపూర్వకంగా పరస్పర సహకారంతో కృషి చేయాలని వాగా పరిపాలనా మండలి అధ్యక్షుడు శ్రీ షిలూ యో రేడియోలో ప్రసంగిస్తూ అన్నారు

షిల్లాంగ్ ఆకాశవాణికి దూరమైన ప్రసారం చేసిన ఈ ప్రసంగాన్ని ఆకాశవాణి అన్ని కేంద్రాలు గ్రహించాయి.

భోట్మండూ

భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఇక్కడి నేపాల్ భారత సాంస్కృతి కేంద్రంలో జరిపారు

డాక్టరు తులశీగిరి. శ్రీ రిషికేష్ తో సహా నేపాల్ కాబినెట్ మంత్రులు ఈ ఉత్సవాలకు హాజరై నారు

రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ విదేశాలలోని భారతీయులకు ఇచ్చిన సందేశాన్ని నేపాల్ లోని భారతీయ రాయబారి శ్రీ వారిశ్వర్ దయాల్ చదివి వినిపించారు

భారతదేశపుమంచి శ్రీమతి మీరా బెర్లా శ్రీ ఇస్తాక్ అహ్మద్ ల సాయకత్వాన ఇక్కడికి వచ్చిన గాయకబృందం పాటలు పాడినారు

పశ్చిమంలో ప్రజాస్వామిక దేశాలకు భారత దేశ ఆదర్శం వంటిది. ఆఫ్రికా ఆసియా దేశాలలోని జాతులు ప్రజాస్వామిక పద్ధతులనే అభివృద్ధి చెందగలవని భారత దేశం నిరూపించింది. అని మాజీమంత్రి శ్రీ డి ఆర్. రెగ్మీ అన్నారు

గుజరాత్

జాతీయ పతాక ఆవిష్కరణతోను సంస్కృతిక కార్యక్రమాలతోను గుజరాత్ స్వాతంత్ర్య దినోత్సవాలను జరుపుతుంది.

ఉదయం గుజరాత్ గవర్నరు శ్రీ మెహదీనవాజ్ జంగ్ అహమ్మదాబాదులో జాతీయ జెండాను ఎగుర వేశారు రాష్ట్రలోని ఇతర జిల్లా కేంద్రాలలో ప్రాంతీయ కమీషనర్లు జిల్లా కలెక్టర్లు ఈ ఉత్సవాలను ప్రారంభించారు

అహమ్మదాబాదు ప్రభుత్వ భవనం వద్ద పతాక ఉత్సవానికి హాజరై న ప్రజల మధ్యకి వచ్చి మాట్లాడుతూ గవర్నరు శ్రీ మెహదీనవాజ్ జంగ్ అత్యంత భక్తి విశ్వాసాలతో జాతీయ సమైక్యతకు ప్రజలంతా పాటు పడాలని అన్నారు

ఒకరినొకరు సహకరించుకోవడం దేశ పురోగతికి దారి తీస్తుందని కూడా అన్నారు

సాయంకాలం గవర్నర్ పలువురకు విందుచేశారు అనంతరం 'నవభారత నిర్మాణం' అన్న ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ ఎగ్జిబిషన్‌ను గుజరాత్ ప్రభుత్వ సమాచారశాఖ కేంద్ర ప్రభుత్వ ఎడ్వర్టైజింగ్. విజువల్ పబ్లిసిటీ డైరక్టరేటు సంస్కారాలతో ఏర్పాటు చేసింది.

ఈ ప్రదర్శనలో భారత దేశం స్వాతంత్ర్య పొందినవాటి నుండి సాధించిన అభివృద్ధిని తెలిపే అనేక చిత్రాలను వస్తువులను ఏర్పాటు చేశారు.

సంస్కృతి కార్యక్రమం క్రింద వాద్య సంగీత కార్యక్రమాన్ని కూడా గుజరాత్ ప్రభుత్వ సమాచారశాఖ డైరక్టరేటు ఏర్పాటు చేసింది. ప్రజల కోసం రాష్ట్రం అంతటా కాలల సమాఖ్య ఆటల పోటీలు ఫిల్ము ప్రదర్శనాలు ఏర్పాటు చేశారు.

పశ్చిమ బెంగాల్

లంచగొండి తనం ఉన్నంత వరకు దేశం అభివృద్ధి చెందదని దానిని సమూలంగా నిర్మూలించి దుకై కృషి చేయగలమని రాష్ట్రలోని కాంగ్రెసు కార్యకర్తలందరు ఈ పవిత్రమైన రోజున ప్రమాణం చేయాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి సి. సేన్ అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యాన స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో ఇక్కడ ఏర్పాటుచేసిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు.

పశ్చిమ బెంగాల్ అభివృద్ధికి రాష్ట్రంలోని అన్ని పార్టీలు తగు సహాయ సహకారాలను అందచేయాలని. దీనికి మామవకాశాలన్ని అంగీకరిస్తాయని ఆశిస్తున్నానని అన్నారు.

వేటి ఉదయం కలకత్తాలో ప్రజలు ఊరేగింపులుగా వెళ్ళి బాంక్‌పూర్ వద్దనున్న గాంధీఘాట్ పై పుష్పగుచ్ఛాలను ఉంచారు. బడిపిల్లలకు ఆస్పత్రిలోని రోగులకు మిఠాయి పంపకం జరుగుతూ అవిష్కరణోత్సవాలతో అత్యంత వైభవోపేతంగా స్వాతంత్ర్యోత్సవాలు ఇక్కడ జరిగాయి

సాంతంత్ర్యదినోత్సవ సందర్భంగా కలకత్తాలో అన్ని పార్టీలకు చెందిన రాజకీయ ఖైదీలను నిన్న ఉదయం జైళ్ళనుండి విడుదలచేశారు.

12 18 సంవత్సరాల శిక్షలను అనుభవిస్తున్న 25 మంది దీర్ఘకాల ఖైదీలు కూడా విడుదలయిన వారిలో ఉన్నారు.

వర్షపుజల్లు పడుతున్న కారణంగా కవాతు ప్రదర్శనం విద్యుద్దీపాలంగాణలు లేనప్పటికీ ప్రజలు వీధులలో ఉత్సాహంగా తిరుగుతునే ఉన్నారు.

కమ్యూనిస్టు పార్టీతాకు విడుదలయిన కాంగ్రెసేతర ఖైదీలకు స్వాగతమావేగంగా అలంకరించారు.

బందరులో స్వాతంత్ర్య దినోత్సవము

మచిలీపట్నం ఆగస్టు 16

16 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో బందరులో అన్ని విద్యాసంస్థలు వ్యాపార సంస్థలు. పారిశ్రామిక సంస్థలు. ప్రభుత్వ కార్యాలయాలు జాతీయ జండాలు ఎగురవేసి ఉత్సాహవంతంగా వేడుకలు జరుపబడినవి. గత వారాలు రోజులమండి వర్షంగా వుండి ఈ రోజు తెరపి యిచ్చుటతో ప్రజలు విరివిగా ఈ దినపు ఉత్సవాలలో పాలొనుటకు వీలు కలిగింది

జిల్లా పోలీసు మైదానంలో జరిగిన వుత్సవములో. ఈ ఉదయం. జిల్లా కలెక్టరు శ్రీ యస్ ఎ. కరీమ్ జాతీయ పతాకం ఎగుర వేసి. రిజర్వు పోలీసువారి వందనం స్వీకరించారు. అ తరువాత జరిగిన సభలో శ్రీ కరీంగారు ప్రసంగిస్తూ. ప్రపంచ లో యితర దేశాలవలె గాక. మనదేశం అపూర్వమైన పద్ధతి అహింసా మార్గంలో స్వతంత్రము సంపాయించుకొన్నదనీ ప్రజలందరూ మనదేశ పురోభివృద్ధికి కష్టపడి కృషి చేయవలెనని ఉద్బోధించిరి అనంతరం జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ జి. వి. పద్మాయ్య నాయుడు ఆంధ్ర జాతీయ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ యం. కరణామయ్యగార్లు ప్రసంగించారు.

పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన ఉత్సవంలో. సంఘాధ్యక్షులు శ్రీ పన్నాల వేణుగోపాలరావుగారు జాతీయ పతాకాన్ని ఎగుర వేసి స్వతంత్ర దినోత్సవ ప్రాముఖ్యాన్ని గూర్చి ప్రసంగించారు. అ తరువాత సుక్కులు కాలెడ్ క్రిస్టీనీలకు దుస్తులు పంచిపెట్టిరి.

జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో పట్టణ కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ వి. వెంకటస్వామి నాయుడు జాతీయ పతాకం ఎగురవేశారు.

బందరు కాలేజీ ఆఫీసు ఆవరణలోను. కాదేవల్లి జారి పత లోను వీధులకు అన్నదానము చేయబడినది.

సికిందరాబాదులో స్వాతంత్ర్య దినోత్సవం

హైదరాబాదు ఆగస్టు 16

నిన్న భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భముగా సంఘార్యక్షులు శ్రీ సోమా వెంకటేశ్వరరావు గారు జాతీయ పతాకమును ఎగుర వేసిరి యిట్టి ఉత్సవములో సంఘ సభ్యులే గాక పలువురు పురప్రముఖులు గూడ పాల్గొనిరి అధ్యక్షులు శ్రీ సోమా వెంకటేశ్వరరావు గారు. గౌరవ కార్యదర్శి శ్రీ గుబురు రమణ రావు గారు స్వాతంత్ర్య దిన ప్రాముఖ్య మును గూర్చి మాట్లాడిరి పిల్లలకు మిఠాయి పంచి పెట్టుటతో ఉత్సవము జయ ప్రదముగా ముగింప బడెను.

పొరుగు దేశాలతో శాంతే పాకిస్తాన్ అభిమతమట: అయూబ్‌ఖాన్ ప్రకటన

కరాచీ ఆగస్టు 16

పొరుగు దేశాలన్నిటితోను ప్రత్యేకించి ఇండియాతో శాంతియుత వాతావరణంలోనే జీవనం కొనసాగించాలని పాకిస్తాన్ కాంక్షిస్తున్నదనీ కాని అది గౌరవప్రదమైన షరతులపై మాత్రమేనని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నిన్న ప్రకటించారు.

పాకిస్తాన్ పట్ల ఇండియాకు దురుద్దేశ్యాలేమీ లేవని ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానించవలసిన దిగా లాహోర్ విలేకరుల గోష్ఠిలో పేర్కొనగా "అది గౌరవప్రదమైన ప్రకటన" అని ఆయన అన్నారు. గత అనుభవాల దృష్ట్యా అటువంటి వాగ్దానాలను పాకిస్తాన్ విశ్వసించటం కష్టసాధ్యమని ఆయన అన్నారు.

వాగ్దాన భంగం చేసినట్లు ఇండియాను నిందిస్తూ అది పర్వసాధారణమేనని ఆయన అన్నారు.

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి మధ్యవర్తిత్వ కృషి కొత్త యత్నాల విషయంలో పాక్ విదేశాంగ మంత్రి జుల్ఫికార్ అలీ భుట్టో చేసిన ప్రకటనను తప్పుగా అర్థం చేసుకొన్నారని అయూబ్ అన్నారు.

ఉభయులకు ప్రయోజనకరమైన పద్ధతిలో కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకోవటానికి అభివృద్ధి శక్తులు ఆయన నిండైన విశ్వాసం వెలిబుచ్చారు.

పొరుగు దేశాలతో శాంతియుత సహజీవనం కొనసాగించాలని పాకిస్తాన్ కాంక్షిస్తున్నదనీ కాని అది గౌరవప్రదమైన షరతులపై మాత్రమేనని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నిన్న ప్రకటించారు.

పాకిస్తాన్ పట్ల ఇండియాకు దురుద్దేశ్యాలేమీ లేవని ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానించవలసిన దిగా లాహోర్ విలేకరుల గోష్ఠిలో వ్యక్తంచేయగా "అది గౌరవప్రదమైన ప్రకటన" అని ఆయన అన్నారు. గత అనుభవాల దృష్ట్యా అటువంటి వాగ్దానాలను పాకిస్తాన్ విశ్వసించటం కష్టసాధ్యమని ఆయన అన్నారు.

వాగ్దాన భంగం చేసినట్లు ఇండియాను నిందిస్తూ అది పర్వసాధారణమేనని ఆయన అన్నారు.

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి మధ్యవర్తిత్వ కృషి కొత్త యత్నాల విషయంలో పాక్ విదేశాంగ మంత్రి జుల్ఫికార్ అలీ భుట్టో చేసిన ప్రకటనను తప్పుగా అర్థం చేసుకొన్నారని అయూబ్ అన్నారు.

ఉభయులకు ప్రయోజనకరమైన పద్ధతిలో కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకోవటానికి అభివృద్ధి శక్తులు ఆయన నిండైన విశ్వాసం వెలిబుచ్చారు.

పొరుగు దేశాలతో శాంతియుత సహజీవనం కొనసాగించాలని పాకిస్తాన్ కాంక్షిస్తున్నదనీ కాని అది గౌరవప్రదమైన షరతులపై మాత్రమేనని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నిన్న ప్రకటించారు.

అమెరికాలో పన్నుల తగ్గింపుకు కొత్త ప్రతిపాదనలు

వాషింగ్‌టన్ ఆగస్టు 16

ఫెడరల్ పన్నులలో త్వరగా కాస్కాలికంగా తగ్గింపులు చేయటం ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచటానికి మంచిదే అయినప్పటికీ అందుకు అది తగిన సమయం కాదని పన్నే అనవరిలో ఈ పన్నుల మార్పులు ప్రతిపాదన చేయడం మంచిదని ప్రెసిడెంటు కెనెడీ అమెరికా ప్రజలను మద్దేశించి చెప్పారు.

దేశ ఆర్థిక స్థితిగతులను గురించిన కాలా అంశాలను బట్టి చూస్తే అమెరికన్ ఆర్థిక వ్యవస్థలో ఉన్నత స్థాయిలకు ఇప్పట్లో పరిమాదం ఉండేదూచనలేవి కనబడటం లేదన్నారు. శ్రీ కెనెడీ అమెరికా ఆర్థిక వ్యవస్థకు గల దీర్ఘకాలిక అభివృద్ధి శక్తుల్ల అయన నిండైన విశ్వాసం వెలిబుచ్చారు.

ప్రెసిడెంటు కెనెడీ చేసిన ఈ ప్రసంగం దేశం అంతటికీ రేడియో టెలివిజన్లలో ప్రసారం చేయబడింది. గత సంవత్సరం నవంబర్ కాలంలో దేశం ఆర్థికంగా మంచి పురోగతి సాధించిందని ప్రెసిడెంటు ఈ ప్రసంగంలో చెప్పారు. అయితే దేశ ఉత్పత్తి అభివృద్ధి పూర్తిగా వినియోగంలోకి తెచ్చి దీర్ఘకాలికమైన ఆర్థికాభివృద్ధికి వీలు కల్పించు కొనటంలో చేయవలసింది ఇంకా ఎంతో ఉన్నదన్నారాయన. వ్యాపారులు ఎక్కువగా పెట్టుబడులు పెట్టేట్లు ప్రోత్సహించటానికి పన్నుల తగ్గింపు ఇప్పటికంటేఎక్కువగా ప్రభుత్వ నిర్మాణాల కార్యక్రమం పబ్లిక్ వర్క్స్ ప్రోగ్రాం వాణిజ్య విస్తరణ చట్టం విశ్వ విద్యాయాలకు ఇప్పటికంటే ఎక్కువగా ఫెడరల్ ప్రభుత్వ సహాయం లభించటానికి వీలు కలిగించే ఏర్పాటువంటి ప్రభుత్వ ప్రతిపాదనలు అందుకు ఉపయోగ పడగలదని అమెరికా ప్రెసిడెంటు అన్నారు.

ఆర్థిక అభివృద్ధి ఇంకా త్వరితగతిని జరగాలంటే ఫెడరల్ పన్నుల పద్ధతిని బాగా మార్చి చేయటం అవసరమన్నారాయన. ఇప్పటి పెచ్చు పన్నుల పద్ధతి భారగా ఉన్నదని ఇందువల్ల దేశీయోత్పత్తిని అరికట్టటానికి కారణమవుతున్నదనీ ఎక్కువ మిగులుబడెటు తయారు అవుతున్న దేశాని పరిశ్రమలలో కొత్త యంత్రాల పరిశోధనల మీద పెట్టుబడులు పెట్టేటానికి దీనివల్ల ప్రోత్సాహం లేకుండా పోతున్నదని చెప్పారు.

ఇట్లా పన్నులు తగ్గించటం వల్ల మొదట్లో ఎర్రబడేలోటు ఆ తరువాత త్వరితగతి ఉత్పత్తివల్ల వచ్చే ఆదాయం కంటే ఎక్కువగా ఉంటుందని ప్రెసిడెంటు కెనెడీ చెప్పారు.

వచ్చే జనవరిలో తన కొత్త ప్రతిపాదనలు కాంగ్రెసు ముందుంచుతానన్నారు ఏ దాది మొదటినుంచి పన్నుల రేట్లు తగ్గించాలని అందులో కోరతగ గలదని ఆయన చెప్పారు.

ఇప్పుడు గమనా త్వరపడి పన్నులు తగ్గించి వేస్తే దేశ లోనూ బయట కూడా ఆర్థికవ్యవస్థపట నిర్మాణం నడలి పోవచు నన్నారు.

అయితే పన్నులు ఇంకా ముందే తగ్గి చవలసిన అవసరం కనపడితే శీతాకాలంలోనే కాంగ్రెసు ప్రత్యేక సమావేశం కోటానికి పంచిపెంచబోనని ప్రెసిడెంటు విలేకరి మాట ఇచ్చారు.

ఉమ్మడిమార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశంపట్ల చర్చిల్ వ్యతిరేకత?

లండన్ ఆగస్టు 16

యూరప్ ఉమ్మడిమార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశాన్ని మాజీ ప్రధాని సర్ విన్‌స్టన్ చర్చిల్ పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్టు లార్డ్ మాంటీగోమరీ ప్రకటించారు

ఆదివారి తిలో మన్న చర్చిల్ తో ముచ్చటించిన అనంతరం మాంటీగోమరీ పై విధంగా ప్రకటించారు

ఉమ్మడి మార్కెట్ లో బ్రిటన్ ప్రవేశంపట్ల తన అభిప్రాయం ఇదే విధంగా తన రేడియో కార్యక్రమం కన్సర్వేటివ్ పార్టీ అధ్యక్షునికి బహిరంగ లేఖను విడుదల చేయ వలసిందిగా అయన తన నిర్బంధని ఆదేశించారు

(రాయిటర్)

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

విజయవాడ మున్సిపల్ ఎన్నికలలో సమైక్యంగా పనిచేయాలని శ్రీ ఆలపాటి విజ్ఞప్తి

విజయవాడ ఆగస్టు 16

స్థానిక పరిపాలనా శాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట రామయ్య మొన్న ఆగస్టు 14వ తేదీన విజయవాడలో మునిసిపల్ ఎన్నికల కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కార్యాలయానికి ప్రారంభోత్సవంచేస్తూ. కాంగ్రెస్ కార్యకర్తలు వ్యక్తిగతస్వార్థాలకు స్వస్తి చెప్పి సమైక్యతతో కృషి చేసి ఎన్నికలలో అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేసారు

రాజమండ్రి చుట్టల కార్మిక సంఘం

(ఆంధ్రభూమి వార్తాదారి)

రాజమండ్రి ఆగస్టు 16

రాజమండ్రిలోని చుట్టల పరిశ్రమల కార్మిక సంఘ సర్వసభ్య సమావేశం నిన్నటి రోజున శ్రీ లావేటి అప్పల స్వామి అధ్యక్షతను జరిగింది రాష్ట్ర ఫెడరేషన్ నిర్మాణ కార్యకర్త శ్రీ పి. వి కె రావు సంఘ నిర్మాణ గురించి నెల్లూరులో చుట్టల కార్మికుల సమ్మె పరిస్థితి గురించి మరీ మీ గా వివరించారు

నెల్లూరులో బంగరుమార్కు చుట్టల పరిశ్రమ కార్మికులు పాటిస్తూవున్నా సమ్మెను బలపరుస్తూ శ్రీకరిరెడ్డి అప్పల స్వామి వివరించిన తీర్మానమా మోదించ బడెను.

రెడ్‌క్రాస్ సొసైటీ

(ఆంధ్రభూమి వార్తాదారి)

రాజమండ్రి ఆగస్టు 16

భారత రెడ్ క్రాస్ సొసైటీ రాజమండ్రి శాఖ ఈ నెల 12వ తేదీన డిప్యూటీ కలెక్టర్ శ్రీ చంద్రమోహనలాల్ అధ్యక్షతను జరిగింది. కార్యదర్శి శ్రీ పోతా వర్గీయ సూర్యనారాయణ అర్జులకు ఉచితంగా పాలు పరఫరా చేయుటకు అమెరికా సహాయ సంస్థలు రేవ్వయి లేయబడిన పాలపొడి బస్తాలు బజారులో అమ్మబడుతూ వున్నట్లు వచ్చిన ఆరోపణపై ఒక ఉపసంఘం దర్యాప్తు చేసినదని దేవీచౌకువద్ద అంగళ్ళలో 'అమ్మకానికి కాదు" అన్న లేబిలువున్నా అమ్మబడుతున్నారని యిచ్చారు. ఇ ప్పటికైనవ సంస్థలద్వారా అ వర్తకులకు చెరిసగటు తెలియ వచ్చినదని నివేదించారు.

రెడ్ క్రాస్ ద్వారా జరిగే కార్యక్రమాలకు నిర్వహణ ఉప సంఘాలు ఎన్నికైనవి.

ఉమ్మడిమార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశంపట్ల చర్చిల్ వ్యతిరేకత?

లండన్ ఆగస్టు 16

యూరప్

పదిలక్షల కిలోవాట్ల అణుశక్తి ఉత్పత్తి

—:(ర):—

అమెరికా పరిశీలన

న్యూయార్క్, ఆగస్టు 16

10 00 000 కిలోవాట్ల శక్తిగల అణువిద్యుచ్ఛక్తి యంత్రాన్ని నిర్మాణం చేయాలంటే సాంకేతికంగా సాధ్యమవుతుందా? అయితే ఆర్థికంగా దానివల్ల ఉండే ప్రయోజనాలు ఎటువంటివి? అమెరికా అణుశక్తి కమిషన్ వెస్టింగ్ హౌస్ ఎలక్ట్రిక్ కార్పొరేషన్ కలిసి ఇప్పుడు ఈ విషయం పరిశీలన జరిపిస్తున్నవి. ఇప్పుడు ప్రపంచంలో ఉన్న అణువిద్యుచ్ఛక్తి యంత్రాలలో దేనికంటే కూడా అయిదురెట్లు ఉంటుంది. కొత్త యంత్రం సాధ్యపడితే.

ఈ పరిశీలనకు సంబంధించిన జాయింట్ కాంట్రాక్టు ఉత్తరాన్ని న్యూయార్కులోని అణుశక్తి కమిషన్ శాఖలకు కార్యాలయం పంపించింది. ఈ పరిశీలనలో పాలుపంచుకునే తరవున పాల్గొనేది ఈ కార్యాలయమే.

ఈ పరిశీలన కొమ్మిడి నెలలు పట్టవచ్చును. పెద్ద తరహా యంత్రాలు అవసరమైన చోట 10 00 000 కిలోవాట్ల శక్తిగల అణువిద్యుచ్ఛక్తి యంత్రాలు ఆమోదయోగ్యమైన పద్ధతిలో నిర్మించవచ్చును. అనే అంశం మీద పరిశీలిస్తారు యంత్రాలు సాంకేతికంగా సాధ్యమై ఆర్థికంగా గిట్టుబాటుగా ఉంటే 1968 నాటికి పనిచేసేలాగా ఇటువంటి యంత్రాన్ని నిర్మాణం చేయవచ్చును. అని పత్రికా ప్రకటనలో ఉన్నది

మూడు దశలలో జరిగే ఈ కార్యక్రమం వివరాలివి:

1. 10 00 000 కిలోవాట్ల యంత్రపు ప్రాథమిక రూపం తయారు చేసి దాని స్థాపనకయ్యే ఖర్చు ఇంచనం నిర్మాణ ఖర్చులు అంచనా వేయటం.

2. బాగా జటిలాలు ఉన్న ప్రదేశాలలో ఈ యంత్రాలు అవసరమైతే అక్కడ నిర్మాణం చేసే ప్రదేశానికి సంబంధించి ఉండేఖర్చులు.

3. ఇటువంటి యంత్ర నిర్మాణానికి వలసిన పరిశోధన నిర్మాణ కార్యక్రమం.

పరిశీలించవలసిన సమస్యలలో పెద్దరియాక్టర్ తయారీ రక్షణా స్థాపనగా పరిగణించినవికూడా జాబితాన్నవి. ముఖ్యంగా ఈ రియాక్టరు పైన రెండుమూడు మేడ అంత ఉంటుందనుకొన్నప్పుడు ఈ సమస్యలు క్లిష్టంగా ఉంటవి.

మాంగనీసు ఖనిజం ఎగుమతి విధానం

న్యూఢిల్లీ, ఆగస్టు 16

మాంగనీసు ఖనిజం ఎగుమతివిధానం విషయంలో 1968 సంవత్సరం 28వ తేదీన జారీ చేసిన ప్రకటన అమలులో వున్నదని అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయ్ షా యీరోజ లోక్సభలో శ్రీ బి.డి.జోషీ గారి ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో తెలియజేశారు.

ఆ విధానం మేరకు ఎగుమతి వ్యాపారులకూ గనుల యజమానులకూ ప్రభుత్వ వాణిజ్య సంస్థకూ కొన్ని కోటాలు కేటాయించబడినవని ఆ కోటాల పరిమితిమించి ఎగుమతి వ్యాపారులుగాని గనుల యజమానులుగాని అర్థర్లు నేరకించగలిగి తేదనపు ఆర్డర్ కోటా మంజూరుకు వారు ప్రభుత్వానికి దరఖాస్తు పంపవలసి వుంటుందని కూడా ఆయన తెలియజేశారు మెంగనీసు ఖనిజం ఎగుమతి పరిస్థితిని ప్రభుత్వం తదవ తదవకూ సమీక్షిస్తున్నదని పాలుకు 10 లక్షల మాంగనీసు ఖనిజం ఎగుమతవుతున్నదని అంతకు తగ్గదని కూడా ఆయన చెప్పారు

1962 జూన్ ఆఖరుకు-6 నెలల లోనూ-4.6 లక్షల టన్నుల మాంగనీసు ఖనిజం ఎగుమతయినదనీ. ప్రస్తుత విధానంమేరకు ఎగుమతి వ్యాపారులు గాని, గనుల యజమానులుగాని ఎగుమతి నిమిత్తం కంట్రాక్టులు చేసుకోవచ్చునీ ప్రభుత్వం గౌరవిస్తుందనికూడ ఆయన అన్నారు.

తూప్రాన్ గ్రామంలో లోకసేవకుల సమావేశం

మెదక్, ఆగస్టు 16

మెదక్ జిల్లా తూప్రాన్ గ్రామంలో తి. 4-8-62 వారు ఉ. గం 9-00 లకు తూప్రాన్ సర్వోదయ గ్రామసేవా సమితి యొక్క లోకసేవకుల సమావేశము శ్రీ సి. గోపాల్ రెడ్డి గారి ఇంటిలో శ్రీ చుండి జగన్నాథం గారు [సర్వోదయబాయకులు] సమక్షంలో జరిగినది. ఆరుగురు లోకసేవకులు హాజరైరి. ఆ సమావేశములో శ్రీ గట్టు సోమయ్యగారిని తూప్రాన్ గ్రామసేవా సంఘానికి "సంయోజకులుగా సర్వసమ్మతితో ఎన్నుకోబడిరి. సమావేశమునకు శ్రీ మేడిది మాల్యారావు జిల్లా సర్వోదయ కార్యదర్శి హాజరైరి.

తరువాత శ్రీ సి. గోపాల్ రెడ్డి గారి గ్రామ పెద్దలు పంచాయతీ మెంబర్లు సర్వోదయ కార్యకర్తలతో సమావేశము జరిగినది శ్రీ చుండి జగన్నాథం గారు. "పంచాయితీ రాజ్" పరిపాలన విధానం వివరించి. పరిపాలనలో యున్న లోపములు. మరియు ప్రజల వినతులు తెలుసుకొనిరి.

పంచాయతీరాజ్య ప్రాముఖ్యం

శ్రీ చుండి జగన్నాథం ఉద్ఘాటన

మెదక్, ఆగస్టు 16

6-8 62 "తెదివారు" హాగ్రం. నీలకు కామాయంపేట బ్లాక్ "పంచాయితీరాజ్" సమావేశము శ్రీ చుండి జగన్నాథంగారి సమ్మతమునలో - శ్రీ రాజిరెడి ప్రెసిడెంటు గారి అధ్యక్షతనజరిగినది శ్రీ చుండి జగన్నాథంగారు "పంచాయితీరాజ్" విషయంలో మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పంచాయితీ రాజ్" పరిపాలన అనేక ముందుకు తిప్పుకోతున్నదని నిష్పాక్షిక దృష్టిలో ఉంచుకొని. సాయకులు ప్రభుత్వఉద్యోగులు కలసి పనిచేసిన మంచిఫలితాలను పొందగలమని అందుకు ప్రజలలో ఎక్కువ ప్రచారంకూడ చాల అవసరమని ప్రతిపాదించిరి మరియుపంచాయితీరాజ్యం విషయంలో శ్రీమైసూరు వాసి నారాయణ వగైరా పెద్దలు చాల కృషి జరుపుతున్నారనిరి. సమావేశమునకు వి.డి.ఒ మరియు స్టాఫు పంచాయితీ సభ్యులు హాజరైరి. తరువాత సమితి పరియాలోయున్న పశరకల్ గ్రామంకు శ్రీ చుండి జగన్నాథం శ్రీ మేడిది మాల్యారావుతోళ్ళి ఆక్కడ యున్న కాటి తుతచెట్టు తోటలను చూచిరి. మొత్తం యాభై పేల రైతులు తెల్లం చెక్కర పరిశ్రమ కయ్యవని శ్రీ చుండి జగన్నాథం గారి కోరిరి—

భారత దేశంలో బ్రిటిష్ ఎరువుల కర్మాగారం విస్తరణ

లండన్ ఆగస్టు 16

కాలిస్ ఇండియా లిమిటెడ్ సంస్థ పెట్టబడిలో మూడో 46 వంతులు టాటా సంస్థతో కలిసి బ్రిటన్‌లోని ఫిషర్స్ సంస్థ కొన్నది. భారత దేశంలో తన సంస్థను విస్తృతం చేసే ప్రణాళికలను ఫిషర్స్ సంస్థ ప్రకటించినది. భారత దేశంలో టాటా ఫిషర్ ప్రైవేట్ లిమిటెడ్‌లో పెట్టబడుతున్నది. ఫిషర్స్ సంస్థకు ప్రస్తుతం 1967 నుంచి ఉత్పత్తి ప్రారంభించినది ఈ సంస్థ క్రిమి సంహారక ఔషధాలను తయారు చేస్తుంది. ప్రత్యేక మందులను తయారు చేసే బెగన్ లాబొరేటరీస్‌లో కూడా పెట్టుబడి ఉన్నది. ఫిషర్స్ సంస్థకు కలకత్తా చేరువలో యీ లాబొరేటరీ కాలూకు కర్మాగారం నిర్మాణం పూర్తి కావస్తున్నది. ఫిషర్స్ (ఇండియా లిమిటెడ్‌లో కూడా యీ సంస్థకు పెట్టుబడులు.

నగరంలో కొత్తరకం డబుల్ డెక్ బస్సు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఆగస్టు 16

ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా కార్పొరేషన్ వారు 15 వ తేదీ నుండి 7 వ నెంబరు రూటులో కొత్తరకపు ఆట్లాంటియన్ డబుల్ డెక్కర్ బస్సును ప్రవేశపెట్టారు.

ఈ బస్సులో 88 ప్రయాణీకులు కూర్చొవడానికి. 10 మందికి నిలుచోవడానికి స్థలం సరిపోతుంది.

ఈ బస్సు వెలరు 10 వేలు ఉంటుంది. ఈ రెండంతస్థుల బస్సు బాడీని దిగుమతి చేసికొన్న లేల్యాండ్ మోటర్స్ వారి ఆట్లాంటియన్ చేసిస్ పై అల్విన్ కంపెనీ నిర్మించింది.

యీ బస్సులలో యెక్కువ మందికి కూర్చుండే అవకాశం వుంటుంది. ఈ బస్సు ప్రయాణరణకు పాత్రమైతే ఇంకో 15 చేసినలను దిగుమతి చేసి నిటీ రూట్లలో నడిపించాలని కార్పొరేషన్ పంకల్పం. భారత ప్రభుత్వం దీనికవసరమయ్యే విదేశీ మారక ద్రవ్యాన్ని విడుదల చేస్తేనే ఇది సాధ్యమవుతుంది.

వాస్తవ బస్సులలో వలెకాక దీని ఇంజన్ బస్సుకు వెనుక భాగాన అమర్చియున్నది.

ఈ బస్సులోని ప్రయాణికుల లాకపోకల కొరకు డైవర్ ప్రక్కనుండే ఏర్పాటు ఉన్నందున వచ్చిపోయే ప్రయాణీకులు డైవర్‌కు స్పష్టంగా కనిపిస్తూ ఉంటారు. దీనివల్ల బస్సును నడిపించుట కొరకు పనిలో ఉండే కండక్టర్ మండి ఆదేశం కొరకు ఎదురు చూడవలసిన అవసరం తక్కువై బస్సు ఆగే స్థలాల్లో ప్రయాణీకులకు కలిగే ఆలస్యం తగ్గిపోగలదు.

బస్సు కదులుతూ ఉండగా పుట్ బోర్డుపై నుండి ప్రయాణీకులు లోనికి బయటికి వెళుతూ ప్రమాదాలకు గురి అయ్యే అవకాశాలు కూడ దీనివల్ల నిలిచిపోతాయి.

శ్రీ థామస్‌కు రాష్ట్రపతి పోలీసు, ఫైర్ సర్వీస్ పతకం

న్యూఢిల్లీ, ఆగస్టు 16

ప్రకటించ బడియైన సేవకు పోలీసులకు రాష్ట్రపతి స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పతకాలు బహూకరించారు.

రాష్ట్రపతి పోలీసు పైర్ సర్వీస్ పతకం సాధించిన అయిదుగురిలో ఆంధ్రప్రదేశ్ పోలీసు అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ యం యల్. వి. థామస్ ఒకరు. 24 మంది ఇన్‌స్పెక్టర్లు 15 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు అయిదుగురు హెడ్ కానిస్టేబిల్స్ ఒక మేడారు ఒక కానిస్టేబిల్ కు పోలీసు పతకాలు లభించాయి. (పి. టి ఐ)

ప్రసాద్ ఆరోగ్యం

హైదరాబాదు ఆగస్టు 16

మున్నటినుంచి కొంత అస్వస్థతగా ఉన్న డాక్టర్ రాజేంద్రప్రసాద్ కి నిన్న సాయంకాలానికి జ్వరాసా చికిత్కం దని అయన కొంచెకరకి కార్డాల్ కు వచ్చినదని డాక్టర్లు ప్రకటించారు.

కువైట్‌కు బ్రిటిష్ జెట్ విమానాలు

లండన్ ఆగస్టు 16

రూ. 8000 000 లు చేసే ఆరు జెట్ విమానాలను బ్రిటన్ నుంచి కువైట్ వైమానిక దళం కొన్నది. బ్రిటిష్ వైమానిక మండలి హోకర్ సిడ్లీ అనే యేవియేషన్ లతో ఆ దుకు సంబంధించిన ఒప్పందములు శుక్రవారం కొన్నాయి. హోకర్ సిడ్లీ సంస్థనుంచి డిహావిల్లెండ్ జెట్ విమానములు రెండూ కామెట్ 4-సి విమానము ఒకటి కొంటారు బ్రిటిష్ ఏయిర్ క్రాఫ్ట్ కార్పొరేషన్ నుంచి 1-11 విమానములు మూడింటిని కొంటారు. ఈ విమానాలు లిమ్మెంటిక్ రోల్స్ రాయిస్ ఇంజన్లుఅమర్చినవారు రూ. 20 00 000 లు చేసే ఇంజన్లకు వరిశకాలనూ రోల్స్ రాయిస్ సంస్థ పట్టాయి చేయనున్నది.

బ్రిటిష్ సంసకు మరొక భారతీయ రైల్వే కంట్రాక్టు

లండన్, ఆగస్టు 16

కలకత్తా విద్యుత్ రైలు మార్గానికి రూ. 20,00,0 లు చేసే పరికరములను పట్టాయ్ చేసే కంట్రాక్టు తనకు లభించినదని బ్రిటిష్ ఇన్‌సులేటెడ్ కాలెండర్స్ కేబుల్స్ లిమిటెడ్ లండన్‌లో ప్రకటించినది.

ఆ సంస్థ ప్రతినిధి ఒకరు ఇట్లా చెప్పారు. 14 కేబిలు [కండక్టరు భారతీయ రైలు మార్గానికు రూ 10 00 000 లు చేసే పరికరములను పట్టాయ్ చేశాము. మళ్ళీ ఇప్పుడు ఈ కంట్రాక్టు లభించడము చాలా సంతోషము."

బొంబాయి-మదరాసు డీలక్స్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదం

ఇంజను, ఐదు రైలుపెట్టెలు పట్టాలు తప్పగా 5 గురికి గాయాలు

బొంబాయి ఆగస్టు 16

గతరాత్రి 9-42 గంటలకు మదరాసుకు పోతున్న 22 అప్ డీలక్స్ ఎక్స్‌ప్రెస్ ఇండి మధ్యరైల్వే ఆగ్రా కంటోన్మెంటు గ్వాలియర్ సెక్షన్ పై మోరీనా స్టేషన్ నుండి పోతూ ఉండగా ఇంజనూ ఐదు లోగీలూ పట్టాలుతప్పి పారిపోగా ఇద్దరు రైల్వే సిబ్బందికి మరియు వ్యక్తులతోపాటు మొత్తం ఐదుగురు గాయపడ్డారు.

అలీఘడ్‌లో ప్రయాణంచేస్తున్న ఒక కాంట్రాక్టు గాయపడ్డ వారికి ప్రథమ చికిత్స చేశారు. ఇంజన్ డ్రైవరు పి. కుట్టుస్వామిని పైర్మన్ పూలీ వరదుమూ చికిత్సకొరకు మోరీనా ఆసుపత్రిలో చేర్చారు.

ఝాన్సీ డివిజనల్ సూపరింటెండెంటూ డివిజనల్ మెకానికల్ ఇంజనీరూ పరిస్థితి పట్టాలకు పెంటు చేయడం చేశారు.

ఆరవ లోగీ ముందటి రెండు గీరలు కూడా పట్టాలు దిగాయని కేట ఉదయం మధ్యరైల్వే ముఖ్యస్థానం తెలిపింది

సరిహద్దు గ్రామంపై ఇరాక్ బాంబుల వర్షం

టర్కీ ఆరోపణ

ఇస్తాంబుల్ ఆగస్టు 16

ఇరాక్ విమానాలు ఒక పరిహద్దు పోలీసు పహరాపై కాని దగ్గరి ఒక గ్రామంపైకాలాంబులు వేసి మెషీన్ గన్ కాల్పులు జరిపాయని టర్కీ రక్షణ మంత్రిత్వ శాఖాలయం నిన్న ప్రకటించింది.

టర్కిష్ కేటు విమానాలు సరిహద్దు పై గస్తీ చర్యలు జరుపుతున్నాయని అమంత్రిత్వశాఖ కేంద్రకు తెలిపింది.

రెండుమిగ్ ఫైటర్లు ఉత్తర ఇరాకు నుండి వచ్చి అకారిక్ జిల్లాలో సరిహద్దుపై మెషీన్ గన్నులతో కాల్పు జరిపి ఒకరినిచంపాయని ఇద్దరిని గాయాలు కలిగాయని అధికారులు తెలిపారు.

విస్కార్ గ్రామంపై జరిగిన దాడి వలితంగా ఆగ్రామంలో 50 గొర్రెలు గాయపడ్డాయని పౌరులకు ప్రాణనష్టమేమీ జరుగ లేదని వార్తలు తెలుపుతున్నాయి.

ఆకారక్ లా తొలుత గాయపడిన పోలీసు పిస్తాయి చనిపోవుటతో మృతుల సంఖ్య రెండైనది.

ఈ దాడుల తరువాత టర్కిష్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ జనరల్ కమోడర్ సువాయ్ సాయుధ బలాల కమాండర్లతో నివిన యాన్ని గూర్చి మాట్లాడారు.

మేలురకంప్రత్తి ఉత్పత్తికి చర్యలు

రాష్ట్రాలకు కేంద్ర మార్గదర్శనం

న్యూఢిల్లీ, ఆగస్టు 16

ప్రతి ఉత్పత్తి పెంచడానికి మేలురకం ప్రత్తి ఉత్పత్తి చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు సూచించింది.

వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి జాతీయ సుభాగ్ సింగ్ శేడు లోకసభలో పై సమాచారాన్ని తెలిపారు. ప్రతి పరిస్థితి కార్యక్రమానికి ప్రత్యేక సిబ్బందిని నియమించాలని మేలురకం విత్తనాల సంపత్తికి తగిన ఏర్పాటు చేయాలని కేంద్రం రాష్ట్రాలకు సలహా ఇచ్చినట్టుకూడా ఆయన తెలిపారు.

పశ్చిమబెంగాల్ సరిహద్దులో పాక్ సేనల సమీకరణ

కొత్త సేనలు తరలించినట్టు వార్తలు

కృష్ణనగర్ ఆగస్టు 16

తూర్పుపాకిస్తాన్ ప్రభుత్వం పశ్చిమ బెంగాల్ తో తమకున్న సరిహద్దులు కుష్టియా పాడుగుగా తూర్పుపాకిస్తాన్ పైపోలీస్ సిబ్బందిని నియమించి మరింత బలపరచిందని ఇక్కడికి వేడు సమాచారం అందింది.

ఈ ప్రాంతానికి ఇటీవలనే ఉన్నత పైనికాధికారులు వచ్చి దర్శించారని ఇచ్చట శాశ్వతంగా పైనిక శిబిరాలను ఏర్పాటు చేసేందుకై తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం అమవైన స్థానాలకొరకు వెదకుతున్నదని తెలిసింది.

ఛాప్రా పోలీస్ సేషన్ [కింద ఇన్నటి 81 మైళ్ళ దూరాన ఉన్న భారత సరిహద్దు గ్రామమైన హృదయపూరుకు ఎదురుగా కుష్టియాలోని కాలరీ పాకా అనే గ్రామం ఈశిబిరం కొరకు ఏర్పాటు చేసినట్లు తెలుసున్నది. (యు.ఎన్.ఐ)

పాకిస్తాన్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కరాచీ ఆగస్టు 16

పాకిస్తాన్‌లో స్వాతంత్ర్య దినోత్సవం మహమ్మదీ ప్రవక్త జయంతి ఉత్సవాలు కలసిరావడం వల్ల వివిధరకాల వేడుకలు జరిపిస్తున్న జరిగినవి.

దేశమంతట బహిరంగ సభలు యువజన సదస్సులు ఊరేగింపులు జరిగినవి.

పంజాబ్ రాష్ట్రపాలనం వల్ల లాహోర్ లో అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ప్రసంగించవలసి ఉన్న బహిరంగ సభ మరుసటి రోజుకు వాయిదా పడినది.

పైవేటు ప్రభుత్వ భవనాలన్నిటిని అత్యంతపై కనంగా దీపాలతో అలంకరించారు ప్రతికులు ప్రత్యేక సంచికలు ప్రచురించాయి.

పి. టి. ఐ.

ఎన్ని అవాంతరాలెన్నా ఎదుర్కొని దేశ ఐక్యతను కాపాడు కోవాలి

జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తూ దేశ ప్రజలకు ప్రధాని నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ ఆగస్టు 16

ఎటి అవాంతరాలనైనా ఎదుర్కొని పరస్పర సహకారంతో దేశాన్ని రక్షించడానికి సేవ చేయడానికి యావద్భారత ప్రజలు ప్రతిజ్ఞ బూనాలని ప్రధాని నెహ్రూ నిన్న స్వాతంత్ర్య దినోత్సవంనాడు ఎర్రకోట బురుజులపై జాతీయ పతాకావిష్కరణ చేస్తూ ఉద్బోధించారు.

ప్రతికరణశుద్ధిగా ఐక్యతాపరిరక్షణకు యత్నించాలని ఐక్యతను బలహీనపరచే మాటలాని. చర్యలాని. దేశద్రోహమే కాగలదని ప్రధాని పశ్చాత్తాపించారు. కులమత తత్వాలకు స్వస్తి చెప్పాలని ప్రధాని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్వప్రయోజనాలకు. వ్యక్తిగత లాభాలకు ప్రాధాన్యతనిచ్చి పరస్పర సహకారంతో దేశంలో పోషణ పెంచి సమాజస్థాపనకై కృషి కొనసాగించడం అత్యంత అవసరమని శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో ఉత్తర సరిహద్దులో దేశం ఎదుర్కొంటున్న సమస్యలను గురించి సవిస్తరంగా ప్రస్తావించి. సరిహద్దులలో మనం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని. మన దేశాభివృద్ధిని చూచి కొందరికి కన్నుకుట్టి వారు మనపై దాడి జరపడానికి యత్నిస్తున్నారని దేశ ప్రజలంతా అప్రమత్తులై ఉండి ధైర్య స్థైర్యాలతో పరిస్థితిని ఎదుర్కొని మన స్వాతంత్ర్యాన్ని సరి రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతిదేశంలోను స్థిరంగా ఉండడమే భారత దేశ విధానమైనప్పటికి. పరిహద్దులలో యుద్ధాన్ని గురించిన వదంతులు వినబడడం అత్యంత శోచనీయమని ప్రధాని అన్నారు.

అయినప్పటికి ప్రజలు భయాందోళనలకు గురికారాదని. ధృడచిత్తంతో దీటుతో స్వధర్మాన్ని నిర్వర్తించడం ద్వారా సమాధానాన్ని ఎదుర్కొన వలసిన శ్రీ నెహ్రూ ఉద్బోధించారు.

"ఇది మన స్వాతంత్ర్యదినోత్సవం కాని ఇది మాలా శుభదినం కాదు కాకుండా ఇది "రక్షాబంధన" దినం కూడా ఈరోజున రక్షాబంధం రాఖీ కడతారు. రాఖీ పరస్పర విశ్వాసానికి చిహ్నం. హృదయాన్ని "రాఖీ"గా చేసి భారతమాతకు సమర్పించండి దేశమాతను పరిరక్షించడానికి ప్రతిజ్ఞ గైకొనండి అని ప్రబోధించారు భారత ప్రధాని పై విధంగా విజ్ఞప్తి చేసినప్పుడు లక్షలాది ప్రజలు చేసిన హర్షధ్వానాలు మిన్నుముట్టాయి ఎర్రకోట ప్రాంగణాలు కోట్ల ముఖ్యమైన ఈ స్వాతంత్ర్యాన్ని మనసు పాడుచుకున్నామని. స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవడ మనదర్మమని ప్రధాని అన్నారు. దేశంలో పరిపక్వత సమాజస్థాపన జరిగినప్పుడే స్వాతంత్ర్యానికి పరిపూర్ణత సిద్ధిస్తుందని ప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు.

యంత్ర పరికరాల ఉత్పత్తి

దేశ పారిశ్రామికీకరణ పథకంలో అధిక ప్రాధాన్యం ఇచ్చినట్టు మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 16

దేశం యొక్క పారిశ్రామికీకరణ పథకంలో యంత్రపరికరాల పరిశ్రమకు అధిక ప్రాధాన్యం ఇవ్వడంజరిగిందని ఉక్కు భారీ పరిశ్రమలమంత్రి శ్రీ పి. మనుమణ్యం ఇటీవల లోకసభలో ప్రశ్నల సమయంలో చెప్పడినారు.

శ్రీ పి. సి. బారువా ఇంకా పది మంది ఇతర సభ్యులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంఇస్తూ సభకు అందచేసిన వివరణలో కేంద్రమంత్రి కేంగు కూరులోని హిందూస్థాన్ యంత్ర పరికరాల లిమిటెడ్ కంపెనీ ప్రస్తుతపు ఉత్పత్తిని రెండింతలు చేయడమే కాకుండా పంజాబ్‌లో మూడవ యూనిట్ కు సెలకొల్పుతున్నదని ఇదికాక మరో యూనిట్ నెలకొల్పేందుకు ప్రారంభ సర్వేలు జరుపుతున్నదని, హైదరాబాదులోని ప్రాగాటూల్సు కార్పొరేషను తమ యంత్రపరికరాల ఉత్పత్తిని ఇతోధికంచేయడానికి ఉద్దేశిస్తున్నదని ఇటీవల చేశారు అనుకొన్నవి ప్రకారంగా పరిశ్రమలో ప్రాథమికంగా వెలకొల్పబడుతోంది

ఈ పరిశ్రమకు ప్రభుత్వ సంస్థల ద్వారా ఆర్థిక సహాయం అందచేయబడుతోంది ఉత్పత్తి వాణ్యత పాటించే క్రమం విదేశీసహకారం అందచేసే విషయంలో ప్రభుత్వం ఉదారంగా వ్యవహరిస్తున్నది. ఈ సరిగదంలో పరిశోధన. సమాలాలు దూరాంతో కార్యక్రమాలు పెంపొందించేనిమిత్తం ఒక కేంద్ర యంత్ర పరికరాల సంస్థ వెలకొల్పబడింది. వివిధ సహాయక పథకాలకింద భారత దేశానికి నిపుణుల సహాయం ఈ పరిశ్రమకు అందచేయబడుతోంది. ఆయా కార్యక్రమాలఫలితంగా యంత్ర పరికరాల ఉత్పత్తి విలువ వ్యవస్థీకరణ 1956లో రు 120 లక్షలుకాగా 1961లో రు. 780 లక్షలకు పెరిగింది.

గోదావరి నీటిమట్టం పెరుగుదల

రాజమండ్రి ఆగస్టు 16

నిన్న సాయంత్రం 6 గంటలకు ధవళేశ్వరం బ్యారేజ్‌వద్ద గోదావరినీటిమట్టం 18.06 అడుగులు. గోదావరి రైల్వే వంతెనవద్దనీ అడుగులు-అంటే ప్రమాద హెచ్చరికలకు అడుగులు తక్కువ. గోదావరి నీటిమట్టం పెరుగుదల కారణంగా పడవల రాకపోకలు ఆపివేయబడ్డాయి.

రైల్వేస్టేషన్ సిబ్బందిపై ప్రయాణీకుల దాడి

15 మంది పోలీసులకు. సేషన్ మాస్టర్‌కు గాయాలు

పట్నీపూర్ (ఉత్తర బిహార్) ఆగస్టు 16

కొందరు ప్రయాణీకులు ఆగ్రహంతో రైల్వే సిబ్బంది మీద ఒక పోలీసు పార్టీ మీద నిన్నటి ఉదయం దాడి జరిపిన కారణంగా రోజెకాస్టేషన్ మాస్టరూ, ముగురు పోలీసు అధికారులతో గూడా కలిసి మొత్తం 18 గురు పోలీసులు గాయపడ్డారు. వారిలో కొందరికి తీవ్రమైన గాయాలు తగిలినవి.

గాయపడ్డ ముగురు అధికారుల్లో రోజెకా పోలీసు సేషన్ ఇన్చార్జి ఆఫీసరూ. ఇద్దరు సహాయక పబ్లిక్ ప్రాసిక్యూటర్లూ ఉన్నారు.

ఒక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆత్మరక్షణ కొరకు తన దగ్గరి రివాల్వర్‌తో కాల్పులు గుండ్లు పేల్చాడని కాని కాలివల్ల కూడ దొమ్మి తగ్గలేదని సమాచారం తెలిసింది. ప్రజలు ఎక్కువ గుంపుగా ఉన్నందున పోలీసులు అక్కడినుండి తొలగిపోయి దగ్గరలోనే ఉన్న ఒక యింటిలో తలదాచు కొన్నారనీ కాని గుంపులు అచ్చటికి కూడా పోయి ఆయింటిని తగుల పెట్టుటకై ప్రయత్నించారట.

పాయుధ పోలీసు దళాలు వచ్చిన మీదట కాని ప్రజలు చెదరి పోలేదు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ జరిపిన కాల్పుల వల్ల గుంపులో ఎవరికైనా గాయాలు తగిలినవి సంగతి తెలియలేదు.

రోజెకా పోలీసుల కుండి వచ్చిన సమాచారం సమాచారం తరువాత పోలీసులు కొలదిగా లాఠీచార్జి చేసినప్పటికి గుంపులు చెదరి పోలేదని తెలుస్తున్నది. (పి. టి. ఐ)

సమితిలో సభ్యత్వానికి జమైకా దరఖాస్తు

లండన్, ఆగస్టు 16

ఆగస్టు 18 వ తేదీన సర్వ స్వతంత్ర దేశంగా అవతరించిన నందర్భంలో జమైకాకు వలుదేశాల ప్రధాన మంత్రులూ అధ్యక్షుల వద్ద నుంచి శుభాభినందనలు వచ్చినవి.

వెస్ట్ ఇండిగ్రాండర్ ఫెడరేషన్ స్వతంత్ర జమైకా ప్రధానమంత్రి నవదనీ స్వీకారం చేసిన తరువాత చేసిన మొదటి పనులలో ఒకటి ఐక్యరాజ్యసమితిలో జమైకా సభ్యత్వంకోసం అధికారికంగా దరఖాస్తు పంపించడము.

గోదావరి నీటిమట్టం పెరుగుదల

రాజమండ్రి ఆగస్టు 16

నిన్న సాయంత్రం 6 గంటలకు ధవళేశ్వరం బ్యారేజ్‌వద్ద గోదావరినీటిమట్టం 18.06 అడుగులు. గోదావరి రైల్వే వంతెనవద్దనీ అడుగులు-అంటే ప్రమాద హెచ్చరికలకు అడుగులు తక్కువ. గోదావరి నీటిమట్టం పెరుగుదల కారణంగా పడవల రాకపోకలు ఆపివేయబడ్డాయి.

సమీకరణ చర్యలు

రాష్ట్రాలకు కేంద్ర మార్గదర్శనం

న్యూఢిల్లీ, ఆగస్టు 16

ప్రతి ఉత్పత్తి పెంచడానికి మేలురకం ప్రత్తి ఉత్పత్తి చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు సూచించింది.

వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి జాతీయ సుభాగ్ సింగ్ శేడు లోకసభలో పై సమాచారాన్ని తెలిపారు. ప్రతి పరిస్థితి కార్యక్రమానికి ప్రత్యేక సిబ్బందిని నియమించాలని మేలురకం విత్తనాల సంపత్తికి తగిన ఏర్పాటు చేయాలని కేంద్రం రాష్ట్రాలకు సలహా ఇచ్చినట్టుకూడా ఆయన తెలిపారు.

పోరీ మృతి

న్యూఢిల్లీ ఆగస్టు 16

స్కాట్లండ్ లీడర్ యన్. బి పోరీ మున్న పాయింటు వఫీదర్ ఆంగీ అస్వస్థతతో మరణించారు. గతవెల 81 వ తేదీన తన భార్య పిల్లలకు కత్తితో పొడిచి హత్యచేసినట్టు పోరీపై నేరం ఆరోపించబడిన విషయం మీ పాఠకులకు విదితమే.

ఆయనను పోలీసులు అరెస్టు చేసి జైలులో ఉంచిన తరువాత గొంతు కొసుకుని ఆత్మహత్య చేసుకోవాలని యత్నించారని తెలుస్తున్నది.

పోరీ మృతి

న్యూఢిల్లీ ఆగస్టు 16

స్కాట్లండ్ లీడర్ యన్. బి పోరీ మున్న పాయింటు వఫీదర్ ఆంగీ అస్వస్థతతో మరణించారు. గతవెల 81 వ తేదీన తన భార్య పిల్లలను కత్తితో పొడిచి హత్యచేసినట్టు పోరీపై నేరం ఆరోపించబడిన విషయం మీ పాఠకులకు విదితమే.

ఆయనను పోలీసులు అరెస్టు చేసి జైలులో ఉంచిన తరువాత గొంతు కోసుకుని ఆత్మహత్య చేసుకోవాలని యత్నించారని తెలుస్తున్నది.

అన్ని వృత్తులలోకి ఉత్తమమైనది వైద్యం

నీలోఫర్ ఆస్పత్రి ఉత్సవంలో ముఖ్యమంత్రి అభిభాషణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 16

బాధిత మానవాళికి వైద్యులుచేసే సేవను ఉగ్గడిస్తూ వైద్య వృత్తి పట్ల తనకుగల అమితమైన ఆదరాభిమానాలను ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు అభివ్యక్తం చేశారు

డాక్టరుగ ప్రక్కన చూచినంత మాత్రాన్నే మానసికంగా ఆరోగ్యవంతులు కూడ నిలుచుగుతు దరి; వైద్య వృత్తికంటే శ్రేష్ఠమైన వృత్తి మరొకటి లేదన్నారు శ్రీ సంజీవరెడ్డి

ఆగస్టు పదిహేనువాడు నీలోఫర్ మహిళాసంక్షేమ ఆస్పత్రిలో ఆస్పత్రి దినోత్సవాల సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ సంజీవరెడ్డి పైవిధంగా అన్నారు నీలోఫర్ ఆస్పత్రితో తమకు ప్రారంభం మండిగల సంబంధాన్ని గూర్చి ప్రస్తావిస్తూ, ఆస్పత్రి అభివృద్ధి చెందుతూ గణనీయమైన సేవచేస్తూవుండడం హర్షదాయకంగా ఉందన్నారు. ఆస్పత్రి సిబ్బంది చాలాబాగా పనిచేస్తున్నందుకు ముఖ్యమంత్రి అభినందించారు. ముందు కూడా ఆస్పత్రి ఉన్నత ప్రమాణాలను కాపాడగలరని ఆయన తమ ఆశాభావాన్ని ప్రకటించారు.

ఆస్పత్రిలో చక్కగా అలంకరించబడిన వార్డులను శ్రీమతి సంజీవరెడ్డి బహుమతులు నుంచి పట్టారు.

ప్రథమ బహుమతి రోలింగుస్టీల్ వర్జికల్ వార్డుకు లభించింది. వేదియాటిక్ సర్జన్ డాక్టర్ అంజనేయులు బహుమతి అందుకున్నారు. ద్వితీయ బహుమతి చిల్డ్రెన్స్ వార్డు లభించింది.

వార్డుతరుపున డాక్టర్ ఆర్. రెడ్డి బహుమతి స్వీకరించారు. వాలుగు ప్రోత్సాహక బహుమతులు చిల్డ్రెన్స్ వార్డు, చిల్డ్రెన్స్ వార్డుఒకటి మెటర్నిటీ వార్డులు ఇచ్చారు. వార్డుల తరపున డాక్టర్ సీతాదేవి బహుమతులు స్వీకరించారు.

నీలోఫర్ ఆస్పత్రి సంక్షేమసంఘం తరపున శ్రీమల్లోత్రా ఆస్పత్రికి బహూకరించిన రేడియో సెట్టును లాంచనంగా ట్యూన్ చేశారు.

నీలోఫర్ ఆస్పత్రి సంక్షేమసంఘం కన్వీనర్ డా॥ భగవాన్‌దాస్ విరాళదాతలకు మల్లోత్రా దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

అంతకుపూర్వం ఆస్పత్రి సూపరింటెండెంటు డా॥ హరిశ్చంద్ర ఆస్పత్రిని అభివృద్ధి పరచటానికి ముఖ్యమంత్రి శ్రద్ధవహించాలని యూనిసెఫ్ లాంటి స్వచ్ఛంద సహాయక సంస్థలు తోడ్పడ్డాయని తెలియజేశారు

డన్‌లప్ కంపెనీ పేలల నిండక ముందే పుట్టే పిల్లలకు చికిత్స చేయడానికి భారత దేశంలోకల్లా పెద్దేన్నిక గన్న యూనిటుకు రు. లు. 10,000 విరాళంగా యిచ్చింది.

ఆ రోజు మధ్యాహ్నం శ్రీమతి సంజీవరెడ్డి ఆస్పత్రికి వెళ్ళి చికిత్స పొందుతున్న పిల్లలకు మిఠాయి బొమ్మలు పంచిపెట్టారు.

ఆస్పత్రి సిబ్బంది పాంస్కృతిక కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. డాక్టరు సిద్ధేశ్వరరావు వన్దేమాతరం (ఆర్. యం. ఓ) వందన సమర్పణం చేశారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. సి. జాయ్ విద్యాశాఖ కార్యదర్శి శ్రీ యల్. యస్. గుప్తా వైద్య ఆరోగ్య కార్యదర్శి శ్రీ ఎ. కృష్ణస్వామికూడా ఉత్సవాలకు హాజరైనారు అతిథులకు చక్కని విందు ఏర్పాటు చేశారు.

నగర కార్పొరేషన్ ముఖ్యపదవులలో ముస్లింలకు ప్రాతినిధ్యం

ఎనిమిది సంస్థల అధ్యక్షుడ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 16

నగర కార్పొరేషన్ మెయరు డిప్యూటీ మేయర్ స్థాయి సంమార్యాక పదవులలో నెటిమైనారిటీ వర్గమైనముస్లిలకు ప్రాతినిధ్యం ఇవ్వనందుకు ఆందోళన వ్యక్తం చేస్తూ నగరంలో ఎనిమిది ముస్లిం సంస్థల తరపున నేడు ఒక సంయుక్త ప్రకటన చేశారు.

పై పదవులలో కనీసం ఒక్కదానికైనా ముస్లిం అభ్యర్థిని నిర్ణయించడం ఆచారంగా వస్తున్నదని అంటున్నారు కార్పొరేషన్లు రెండిటిని విలీనం చేసిన నాటినుంచి ఈ ఆచారానికి వ్యక్తిచెప్పడం జరిగినదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ విషయాన్ని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిశీలించాలని ఆ ప్రకటనలో కోరారు

అఖిలభారత అరబ్ అసోసియేషన్ ఆల్ ఇండియా మామిన్ కాన్ఫరెన్సు చెందిన రాష్ట్రీయ శాఖలు ఆల్ ఇండియా జామియా తకిసీ సుఫియా కాన్ఫరెన్స్-ఇ-హిద్ సెంట్రల్ ఆఫీస్ ముస్లిం కాన్ఫరెన్స్ కాపిసి అధ్యక్షుడు అంజుమాన్ తాలీమ్ ముస్లిం మహాదక్ ఉర్దూనియా ఉర్దూ సాహిత్య మొదలైన వాటి తరపున ఈ ప్రకటన చేయడం జరిగింది.

గద్వాల్ తాలూకాను కొత్త ప్రాంతంగా ప్రకటించాలి

ప్రభుత్వానికి శ్రీ రామభూపాల్ విజ్ఞప్తి

హైదరాబాద్ ఆగస్టు 16

మహబూబ్‌నగర్ జిల్లాలో ని గద్వాల్ తాలూకాను కొత్త ప్రాంతంగా ప్రకటించాలని శాసన సభ్యుడు శ్రీ కృష్ణరామ్ భూపాల్ నేడు పత్రికా ప్రకటన చేశారు.

వర్షాకాలపు ప్రారంభమై రెండు మాసాలు గడిచిన ప్రాంతంలో ఇంత వరకూ వర్షం సరిగా కురవలేదని ఆయన తమ ప్రకటనలో పేర్కొన్నారు.

అందువల్ల తక్షణమే ఈ తాలూకానూ కొత్త ప్రాంతంగా ప్రకటించి భూమి శిస్తు రెమిషన్లు అవసరమైన సదుపాయాలు ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

ప్రజలకు నిత్యావసర వస్తువులను సరఫరా చేసేందుకు సౌకర్యాలు కల్పించడమే తక్షణమే చెయ్యాల్సిన పని అని ఆయన తమ ప్రకటనలో పేర్కొన్నారు.

నడివీధిలో జూదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఆగస్టు 16

అమాయకులైన గ్రామీణ ప్రజలేలు పిండటమే లక్ష్యంగా కొనసాగుతున్నవిధి జూదాలు పేచ్చుపెరిగి పోతున్నాయి. తిరిగి సమయాలలో ఇటువంటి జూదాలు ఎక్కువగా జరిగిస్తూనారు. వాంపల్లి రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాలలోనూ, అఫిల్ గంజ్ ప్రాంతంలోను ఎక్కువగా గమనించ వచ్చును.

ఉస్మాన్ సాగర్ హుసేన్ సాగర్

నీటిమట్టం పెరుగుదల

హైదరాబాదు ఆగస్టు 16

ఇటీవల వర్షాలవల్ల ఉస్మాన్ సాగర్ గండిపేట హుసేన్ సాగర్ లోకి కొత్త నీరు వచ్చి నీటి మట్టం పెరిగినది నీటి మట్టం ఇంకా పెరిగినట్లయితే అదనపు నీరును నదలడం జరుగుతుందని అందువల్ల మూసీనదిలోను హుసేన్ సాగరి అలుగుకాల్వ గట్లపై ఉండే గుడిసెల వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్ళిపోవలసిందిగా అధికారులు హెచ్చరిస్తున్నారు.

(ఎ.ఎస్.ఎస్.)

నగర హిందీ ప్రేమీ మండలి

హైదరాబాద్ ఆగస్టు 16

దక్షిణ భారత హిందీ ప్రచార సభకు అనుబంధ సంస్థ అయిన హైదరాబాద్ హిందీ ప్రేమీమండలి నగరంలో అయిదు కేంద్రాలలో హిందీ తరగతులను నిర్వహిస్తున్నది

మండలి కార్యదర్శి శ్రీ ఎ. హేచ్. నరసింహమూర్తి 1938 ఫిబ్రవరిలో జరిగే ప్రథమ మధ్యమ పరీక్షలకు హాజరు కాగోరు విద్యార్థులకు ఉచిత బోధన సౌకర్యాలను మండలి కలుగజేసినట్లు తెలిపారు.

తదితర వివరాలు హిందీ ప్రేమీ మండలి కార్యాలయం 81/2 అర్.టి విజయనగర్ కాలనీ హైదరాబాదు 28 కు వ్రాసి తెలుసుకొనవచ్చునని కార్యదర్శి తెలుపుతున్నారు (స్వ.రి.)

యు. పి. లో ఆరుగురు కాంగ్రెస్ వాదులను సంజాయిషీకోరే సూచన

లక్నో, ఆగస్టు 16

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో శ్రీగుప్త మంత్రి వర్గానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలన్నీ కలిసి ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై ఓటు జరిగిన సమయంలో గైర్ హాజరైనందుకు ఆరుగురు కాంగ్రెసు సభ్యులను సంజాయిషీ కోరనున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తున్నది

(టి. టి. ఐ.)

సరిహద్దు వివాదంపై 22న రాజ్యసభ చర్చ

న్యూఢిల్లీ ఆగస్టు 16

భారత చైనా సరిహద్దు వివాదంపై ముఖ్యంగా లడాక్ పరిస్థితిపై ఈనెల 22వ ప్రదాన తీర్మానంపై రాజ్యసభలో చర్చజరుగవచ్చునని తెలుస్తున్నది.

(పి. టి. ఐ.)



పదహారవ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా సికిందరాబాద్‌లోని పెరేడ్ మైదానంలో ఏర్పాటుచేయబడిన సైనిక విన్యాసాలలో ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి వందనం స్వీకరిస్తున్న దృశ్యం

శుష్క నినాదాలు కట్టిపెట్టి నిర్మాణాత్మకపనులు చేసిచూపాలి

జాతీయభావ ప్రేరణకు, దేశభక్తికి అదే గీటురాయి అని ముఖ్యమంత్రి ఉద్ఘాటన

హైదరాబాద్, ఆగస్టు 16

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి 15 సాతంత్ర్య వార్షికోత్సవ సందర్భంగా నిన్న ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంనుంచి రాష్ట్రప్రజలకు సందేశమిస్తూ వినాదాలయుగం గడచిపోయినదని, దేశసౌభాగ్యానికి ప్రతివ్యక్తి ఏదో ఒక నిర్మాణాత్మకమైన పనిని చేసిచూపాలని, జాతీయైక్యతాభావ ప్రేరణకు దేశభక్తికి అదే గీటురాయి అని అన్నారు

శ్రీసంజీవరెడ్డి ఇలా అన్నారు:

"ఆగస్టు 15వ తేదీ మనకు పర్వదినం "మాకొద్దీ తెల్లదొర తనమూ" అంటూ వీరావేశంతో పాటలు పాడుకుంటూ ప్రజలలో చెలరేగిన చైతన్య కాంతులతో అందరందలుగా అందరికీ సంతోషత్యాగాలు త్రివ సమరంచేసి సాధించిన స్వాతంత్ర్యాన్ని పాదించుకున్న రోజయింది. మన నిర్వర్తిస్తూ ఉదివేదిగా లోక పూజ్యుడైన గాంధీజీ చెప్పినట్లు నడుచుకున్నట్లయితే మన రాజకీయ ఆశయమైన స్వరాజ్యాన్ని సాధించుకున్నట్లే. ఆ రోజు ఉత్సవాలు జరుపుకోవడం ఉచితమే. కనుక సభలు సమావేశాలు ఎలుపుకోవడం గతాన్ని స్మరించుకోవడం, భావి కర్తవ్యపథాన్ని నిర్ణయించుకోవడం సహజమే.

అయితే ఈ పెచ్చరిల్లిన ఆనంద తన్మయత్వంలో మనల్ని మనం మరచిపోకూడదు. ఇంతకు పూర్వం మనకు "ప్రజాపతిలో" పడకూడదు. స్వాతంత్ర్యం వచ్చి నేటికి పదిహేనేళ్ళు గడిచిపోయింది. "మనిషి మనిషి సాధించింది ఎంతవరకు దేశం ముందుకు పోయింది" అని ఒక్కసారి వెనుతిరిగి చూచుకోవలసిన అవసరం ఉంది. ఎదురుగా "పరిపూర్ణ స్వాతంత్ర్యాలంగా" మేం ఆటగాడేశాం ఇట్లా చేశాం అని ప్రజలకు నిత్యం లాకీడెబ్బలు తిన్నాం ఎన్నో త్యాగాలు చేశాం" అంటూ చెప్పుకోవలసి ఇప్పుడు నిరిపోయి ఉంది. స్వరాజ్య సాధన తర్వాతి అభ్యుదయ పథంలో దేశాన్ని నడపవలసిన పెద్దలు ఇప్పుడు ఎక్కడో గడిచిపోయిం

వ్యాపార సరళి

కొత్తూరు సీతయ్య గుప్త
ఫోన్ 42ఏ

100 కిలోగ్రాముల తూకం

గురువారం 16 8. 1962

వన్నె మిర్యాలు కొ.	18-00	60-00
ముతక మి.	51-00	54-00
అక్కుకు	56-00	30-00
10 నెం మి.	54-00	32-00
గొళ్లె	46-00	48-00
24 నెం మి.	37-00	38-00
యం కె కె మి.	30-00	34-00
కుమ్మ మి.	59-00	60-00
ఢిల్లీ లోగాలు	34-00	35-00
కె. 12 మి	31-00	
తెల్ల లొన్నులు	43-00	64-00
తప్పి "	37-50	45-00
వన్ "	40-00	42-00
పసుపు	166-00	180-00
పెద్ద కందులు	58-00	32-00
ఎర్ర కందులు	55-00	56-00
పెసలు	42-50	46-00
మినుములు	80-00	87-00
సెనగలు	50-50	51-00
ఉలవలు	29-00	80-00
తెల్లం	60-00	75-00
మిరి	172-00	280-00
చింతపండు	65-00	110-00
ఉల్లిగడ్డ	15-00	22-00
గోధుమలు	35-00	72-00
మక్క గోధుమలు	61-00	62-00
ఎఱ్ఱ గోధుమలు	47-00	50-00
కుసుమలు	32-00	36-00
నువ్వులు	110-00	125-00
యిలాటి పలుకు	78-00	85-00
పెద ఇలాటి	105-00	109-00
అముదాలు	60-00	38-00
పత్తి గింజలు	85-00	88-00
మూవి	19.25	—
పెద్ద కందిపప్పు	81 00	83-00
చిన్న కందిపప్పు	75-00	78 00
మినప పప్పు	115-00	118-00
పెసర పప్పు	36-00	67-00
సెనగ పప్పు	54-00	60-00
పెరు పెసర పప్పు	66-00	75-00
లంక పప్పు కొ.	51-00	55-00
ధనియాలు కొ.	57-00	31-00
యిలాటి కాయ	—	—

దెబ్బడ భూమయ్య నారాయణ
వెండి బంగారం సగల వర్తకులు
పిడ్డపారి బజార్
ఫోన్ 5260

కేజీ బంగారు	126-75
సిసా మార్కు బిళ్లలు	127-00
వెండి 1లో	215-00
10" గాజులు	3-16
పవరక్	97-00

బొంబాయి మార్కెట్

బొంబాయి ఆగస్టు 17

మానెగింజలు (రెడీ)

వేరు పెసర పెద్దది	48-25
నిజాం	49-00
కోరమాండల్ రెడి	50-75

సూనె గింజల [వాయిదా]

ఆవిశె పెద్దది	40-00
చిన్న "	38-50
అముదాలు [శుద్ధము	34-25
పెద్దది	38-25
పత్తిగింజలు సెప్టెంబర్	104-75
వేరు పెసర సూనె	18-6
ఆవిశె "	17-85
అముదం మొదటిరకం	14-40
రెండవరకం	19-90
కొబ్బరిసూనె	28-00
మిరియాలు	189-00
పాదరసం	21-60
కర్పూరం	19-00
రాగిముక్క	650-00
సీసం	130-00
జవ్వరాలు	845-00

కజక్ స్తాన్ ఎగుమతులు

మాస్కో ఆగస్టు 16

సోవియట్ కజక్ రిపబ్లిక్ 200 రకాల పారిశ్రామిక వస్తువులను విదేశాలకు ఎగుమతి చేస్తుంది. అల్మాఆటా కారీ ఇతరీగు కర్మాగారం ఇండియా నైజీరియా పోలెండ్ హంగరీ కొరియన్ ప్రజాతంత్ర రిపబ్లిక్, సంయుక్త అరబ్ రిపబ్లిక్ లకు డ్రాయింగు యంత్రాలను పంపుతుంది. పదిదేశాలు కజక్ రాగి పాప్ ఫెబ్రిక్ రోల్స్ మెటల్ మ కొంటున్నాయి. ఎక్స్ రేయంత్రాలు 80 దేశాలకు ఎగుమతి అవుతున్నాయి.

అల్జీర్స్‌కు సోవియట్ గోధుమలు

అల్జీర్స్ ఆగస్టు 16

ఇటీవల సోవియట్ నౌక "ఉగ్ లెరాలవ్స్క్" అల్జీర్స్ రేవుకు గోధుమలు తీసుకవచ్చింది. అల్జీరియన్ ప్రజలకు సహాయంగా సోవియట్ దేశం పంపుతున్న ఆహారపదార్థాల సప్లయిలో మొదటిది త్వరలోనే మరొక నౌకలో గోధుమలు దిగుమతులు అవుతాయి. ఈ సంవత్సరం వసన్నతి మానవ దిగుమతులు అల్జీర్స్‌కువస్తాయి

7వ నెంబర్ రూటులో అర్ టి. సి. వారు ఆగస్టు 15 నుంచి ప్రవేశపెట్టిన "అల్ట్రాటియన్" బస్ ఫోటో

సిసార్ కార్మిక వివాదం పై త్రైపాక్షిక చర్చలు

తిరిగి ఈ నెల 27న సమావేశమవడానికి అంగీకారం

(ఆంధ్రభూమి పత్రికా విలేఖరి)

హైదరాబాద్, ఆగస్టు 16

శ్రీపురం పేపర్ మిల్స్ సిర్ సిల్క్ మిల్స్‌లలో యాజమాన్యానికీ, కార్మికులకూ మధ్య ఉత్పన్నమైన వివాదం పరిష్కారానికై పరిశ్రమ అధికారులు మేనేజ్‌మెంటు వర్కర్ల ప్రతినిధులతో కార్మిక మంత్రి నేడు ఏర్పాటు చేసిన త్రైపాక్షిక సమావేశం ఫలప్రదం కాలేదు.

లోపల ఇతర విషయాలతో తమ కోర్కెలను తీర్చవలసినదిగా కోరుతూ గత నెల 25 నుంచి కొంతమంది పనివారు నిరాహారదీక్ష పూనిన విషయం పాఠకులకు విదితమే. కొంత మందికి పనిలేదని యజమానులు ప్రకటించిందీ యాజమాన్యపు ప్రకటనవల్ల రెండు మిల్లులలో సుమారు 5 వేలమంది పనివారు నష్టపోయారు.

"పరిస్థితి క్షణక్షణం క్షీణిస్తుంది" అని పాలుగుగంటల సమావేశానంతరం కార్మికమంత్రి శ్రీ గురుమూర్తి నేడు పత్రికా విలేకరులతో అన్నారు.

ఈ నెల 27న తిరిగి సమావేశమవడానికి వారు అంగీకరించారని కూడా మంత్రి తెలిపారు.

యాజమాన్య, కార్మిక ప్రతినిధులే గాక ప్రధాన కార్యదర్శి హోంశాఖ కార్యదర్శి లేబర్ కమిషనర్ కార్మిక శాఖకు చెందిన ఇతర అధికారులుకూడా ఈ సమావేశానికి హాజరైనారు.

యాజమాన్య, కార్మిక ప్రతినిధుల పరస్పర సంప్రదింపుల ద్వారా ఈ వివాదాన్ని పరిష్కరించుకోవాలని కూడా మొదట సూచించినట్టు మంత్రి అన్నారు ఈ సూచనకు కార్మిక ప్రతినిధులు అంగీకరించగా యాజమాన్యం అంగీకరించ లేదు. వివాదాలన్నింటినీ పరిష్కర్త తీర్పుకు నివేదించాలని కూడా వారు సూచించారని ఆయన అన్నారు. త్రైపాక్షిక సమావేశాలలో నివాదం పరిష్కరించ లేకపోతే ప్రభుత్వ నిర్ణయానికిగాని లేక దానికి ప్రత్యామ్నాయంగా పరిష్కర్తగా ముఖ్యమంత్రికిగాని నివేదించాలని సూచించారని ఆయన అన్నారు

ఈ సూచనను కార్మిక ప్రతినిధులు అంగీకరించగా న్యాయశాస్త్రానికి సంబంధించిన విషయాలను పరిశీలించడానికి తమ యజమానులతో సంప్రదించడానికి వ్యవధి కావాలని యాజమాన్య ప్రతినిధులు కోరారని ఆయన అన్నారు ఏమైనా ఈ నెల 27న తిరిగి సమావేశం కావడానికి అంగీకరించారు

మళ్ళీ తిరిగి సమావేశం జరిగేలోగా సిరక్షణ ప్రకటనను విరమించడానికి అంగీకరించి మామూలు పరిస్థితిని నిర్మించి నెలకొల్పాలని పని లేదనే ప్రకటనను యాజమాన్యం ఉపసంహరించుకోవాలని ఉత్పత్తి విషయంలో కార్మికులు పూర్తిగా సహకరించాలని కూడా మాచించినట్టు మంత్రి తెలిపారు ఈ సూచనను కూడా కార్మిక ప్రతినిధులు అంగీకరించగా ప్రస్తుతం ఉన్న రెండు కార్మిక సంఘాలకు పనిలేదనే ప్రకటనను ఉపసంహరించు కోవడానికి అంగీకరించినప్పటికీ ప్రస్తుతంఉన్న రెండు కార్మిక సంఘాల కార్యవర్గంలో ఏమి చేయడానికి యాజమాన్యం తిరస్కరించినదనీ మంత్రి వివరించారు.

Printed by K. R. Pattabhiram, B.A for the Proprietors at the Deccan Chronicle Press. 36, Sarojini Devi Road Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, I.M.E. Editor: Gora Sastri.

శుక్రగ్రహంలో బహుకొద్దిగా నీరు

సోవియట్ శాస్త్రవేత్త కొత్త సిద్ధాంతం

మాస్కో ఆగస్టు 16

సోవియట్ పదార్థ విజ్ఞాన వేత్త, దృశ్యశాస్త్ర వి ణుడూ అయిన ఆచార్య గిరోవ్ రోబెర్ట్ బెర్ శుక్రగ్రహవాతావరణంలో సూర్యకాంతి ప్రతిపరావర్తనం గురించి లెక్కలు కట్టారు. ఈ లెక్కలు అద్భుతమైన ఫలితాలనిచ్చాయి. అని శుక్రగ్రహ వాతావరణాన్ని గురించిన నేటి అభిప్రాయాలన్నీ తప్పని అని తెలియజెస్తున్నాయి.

శుక్రగ్రహపు మేఘాలలో కాంతి ప్రవర్తనగూర్చి పరిశోధిస్తూ యీశాస్త్రవేత్త భూమి మీదుండే మేఘాలవలె శుక్రగ్రహపు మేఘాలలో నిటలిందువులుండే అవకాశం లేదనిసిద్ధాంతీకరించారు. అని పొడి మేఘాలు. మొత్తంమీద యీ గ్రహంపై బహుకొద్దిగా నీరు వుంది. కార్బన్ డైఆక్సైడ్ కూడా చాలతక్కువ మొత్తం వాతావరణం బహు పలచటిది.

కాబట్టి శుక్రగ్రహ వాతావరణం గురించిన సమాచార మంతటినీ సమీక్షించవలసి వుంది. శుక్రగ్రహ వాతావరణం గురించి మనకు తెలియవలసిన చాలవరకు అది తిప్పిపోస్తే సూర్యకాంతిని పరిశీలించడం ద్వారా సంపాదించినదే కాని వాస్తవ వాతావరణంలోకి వచ్చేముందు సూర్యకాంతి శుక్రగ్రహం చుట్టూవున్న పెద్ద మేఘాలగుండా ప్రసరించి పెద్ద మార్పులతో బయటు పడుతూంది. ఇంతవరకూ మేఘాలలో కాంతి ప్రవర్తనను గణనలోకి తీసుకోలేదు. యిందువల్లనే యీ గ్రహాన్ని గూర్చి తప్పుడు అభిప్రాయాలేర్పడాయి అన్నారీ శాస్త్రవేత్త.

సోవియట్ శాస్త్రవేత్త సూచించిన సూత్రాలను ప్రయోగించడానికి ఎంతో అవకాశముంది ఏ పదార్థపు లక్షణాలనైనా దాన్నే బడే సూర్యకాంతి ప్రవర్తనసుబట్టి నిర్ధారణచేయవచ్చును. (అలాంటి పదార్థం మనచుట్టూ అవరించి వున్నది). (టాస్.)

ఆర్మీనియా విద్యుత్ ఇంజనీరింగు పరిశ్రమ

మాస్కో, ఆగస్టు 16

1962 లో ఆర్మీనియా విద్యుత్ ఇంజనీరింగు పరిశ్రమ తన ఉత్పత్తిని బాగా ఎక్కువ చేస్తూంది. ఇక్కడ తయారైన వస్తువులు సోవియట్ దేశంలోని చాల ప్రాంతాలకూ 40 విదేశాలకూ సప్లయి చేయబడుతున్నాయి. మొబైల్ విద్యుత్ కేంద్రాలు ట్రాన్స్‌ఫార్మర్లు జనరేటర్లు ఎలక్ట్రిక్ మోటార్లు యీ ఎగుమతులలో వున్నాయి. వీటిలో చాలభాగం ఆగ్నేయ ఆసియా ఆఫ్రికా దేశాలకు ప్రత్యేకంగా తయారు చేయబడుతున్నాయి.

ముఖ్యమంత్రి స్వాతంత్ర్య దినోత్సవ సందేశం

(రేపు పేజీ తరువాయి)

విశ్వసించిన మూలసిద్ధాంతాలను అనుసరించిన కార్యక్రమాల రూపురేఖలను ఏవరించుకోవలసిన అవసరం వచ్చినా మనం వెనుకంజ వేయకూడదు. ఆర్థిక ప్రాతిపదికపై వెనుకబడినవారిని గుర్తించి సంఘంలో ఆర్థికంగా బలహీనులైన వారందరికీ సహాయం చేయడం మంచిది కాదా? ఈ పదేళ్ళ అనుభవంతో లోతుగా ఆలోచించుకొని అవసరమైన మార్పులు చేసుకోవలసిన తరుణం వచ్చింది ఐతే ఏ మార్పులు చేసినా అవి మన లక్ష్యమైన సోషలిస్టు సమాజ స్థాపనకు దోహదకారులుగా ఉండాలనే విషయాన్ని మాత్రం మరువకూడదు.

ఇటువంటి సమస్యలు ఎన్నో ఉన్నాయి మన రాష్ట్రానికి సంబంధించి పరిశీలనాల సమస్య చాల ముఖ్యమైనది. అలాగే కొన్ని ప్రాజెక్టుల నిర్మాణం విషయమై పొరుగు రాష్ట్రాలతో మనకూ అభిప్రాయ భేదాలున్నాయి. ఇవన్నీ సవ్యంగా పరిష్కరించుకోవాలంటే పొరుగు పొరుగు రాష్ట్రాలతో ఇచ్చిపుచ్చుకొనే నేర్పు మన వాదం వారికి వివరించి వారి సమ్మతి పొందే శక్తి అవసరం మనం అలవరచుకోవాలి. అంతేకాని అవసరంగా ఆవేశాలకు పోకూడదు. దానివల్ల అవతలివారు కూడా రెచ్చిపోవడం ఉత్పన్నమవుతుంది. వేసట్టిన కుందేటికి మూడే కాళ్ళు"ని కూడా చూపోవడం జరుగుతుంది. సమస్య పరిష్కారం కాకపోగా మన స్పర్థలు పెరుగుతాయి. జాతీయ సమైక్యతా దృష్టితో ఆలోచించినట్టయితే ఇది దేశాభివృద్ధికి గొడలిపెట్టు. ఉభయపక్షాలు రెచ్చిపోయే ప్రమాదమున్న సమస్యల విషయంలో ప్రజలు కూడా విగ్రహం వహించాలి. శాంతి యుతంగా మన న్యాయమైన కోర్కెలను ఇతరులచేత ఒప్పించడానికి అదొక్కటే సరియైన మార్గం.

స్వరాజ్య మూల తత్వాన్ని పరిశీలించడానికి పూనుకున్నామని ఇంతకు ముందే మనవి చేశాను. దీనికి అనుగుణంగానే యావద్భారత దేశానికి ఆదర్శప్రాయంగా అందరికంటె ముందుగా అధికార వికేంద్రీకరణ సూత్రాన్ని మన రాష్ట్రంలో అమలు పరిచాం. పనులకు అధికారంయిచ్చి దేశ భవిష్యత్తును తీర్చి దిద్దడంలో వారికి తగిన బాధ్యతలు సంక్రమింప చేశాం. ప్రజలే రాజులు అనే సిద్ధాంతాన్ని కేవలం నినాదంగా వల్లించడం మాత్రమే కాకుండా దానిని ప్రత్యక్షంగా అమలు పరచి చూపించాం. నేడు ప్రభుత్వాధికారమంతా ప్రజా ప్రతినిధులకు అప్పగించబడి గ్రామ బ్లాకు జిల్లా స్థాయిలలో పరిపాలనా నిర్వహణకు అవసరమైన కొత్త ప్రజా సంస్థలేర్పడి పంచాయతీ రాజ్య వ్యవస్థ అప్రతిహతంగా పురోగమిస్తున్నది. వివిధ కార్యక్రమాలపట్ల అమితోత్సాహంతో ప్రజలు ముందుకు వచ్చి పని చేస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే తమ భవిష్యత్తును తామే తీర్చి దిద్దుకుంటున్నారు.

దీనికితోడు మరొక ముఖ్యమైన మార్పును కూడా క్రమేణా పాటించుకుంటున్నాం. పరిపాలనాధికారం పరిపరం చేశాం. కాబట్టి ప్రజల భాషలోనే పరిపాలన సాగడం అవసరం. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఉద్యమం కూడా యీ ఆశయంతోనే పుట్టి పెరిగింది. సామాన్య ప్రజల ప్రతినిధులైన మన రైతు కూలీలకు కూడా ప్రభుత్వ పాలన వివిధంగా జరుగుతున్నదో తెలియాలంటే తెలుగు భాషలో పాలన జరగాలి. కాలూనాస్థాయిలో ఇప్పుడు కొన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించి ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ తెలుగులోనే జరుగుతున్నాయి ఈ నిర్ణయం ఇటీవలనే గైకొనబడింది. క్రమేణా అంతకంటె ఎక్కువగా పరిపాలనా వ్యవహారాలలో తెలుగు భాష ప్రవేశ పెట్టడం జరుగుతుంది

పోతే మన రాష్ట్రానికి మరొకముఖ్య సమస్య పరిశ్రమలు పరిశ్రమల విషయంలో మనంఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే చాలా వెనుకబడి ఉన్నాం మన రాష్ట్రాలో ఖనిజ సంపదకు కొదువ ఏమీలేదు. కాని భారీయెత్తున పెట్టుబడి పెట్టి పరిశ్రమలు నిర్వహించడానికి డబ్బున్న వారుచొరవతీసుకుని ముందుకు రావడంలేదు. అటువంటి వారికి అవసరమైనా అన్నిసౌకర్యాలు కల్పించడానికి రాష్ట్రంలో సత్వర పారిశ్రామిక ప్రగతి సాధించటానికి దోహదంచేసే వివిధ చర్యలు గైకొనడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. ధనవంతులైనవారు తమ దృష్టిని కొంతవరకు యీ రంగంవైపు మరల్చి శీఘ్రగా రాష్ట్రాభ్యుదయానికి పాటుపడాలని విజ్ఞప్తి చేస్తున్నాను ఎందుకంటే యీవివిధంగా ప్రభుత్వమే చేయాలంటే సాధ్యంకాదు. ప్రభుత్వ రంగం ప్రయివేటు రంగం కలిసిమెలిసి పనిచేస్తేనే ఆర్థిక ప్రగతి సాధ్యమవుతుంది. మనకున్న పరిశ్రమల్లో ముఖ్యమైనది. సింగరేణి బొగ్గు పరిశ్రమ దక్షిణాదికంతటికి యివే పెద్ద గనులు ఇక్కడ బొగ్గు ఉత్పత్తిని సాధ్యమైనంత ఎక్కువ చేసుకోవలసివుంది. సింగరేణి బొగ్గుగనులను కేంద్రప్రభుత్వ యాజమాన్యానికి మార్చాలనే ప్రతిపాదన కూడా ఒకటిఉంది. కాని మనకు సాధ్యం కాకపోతేగదా కేంద్ర ప్రభుత్వానికి వదిలివేయడం మనకున్న యీ ఒక్క పరిశ్రమమా మనమే విజయవంతంగా నడుపుకోగలమనే ఆత్మవిశ్వాసం వారకు పూర్తిగాఉంది. ఆంధ్ర మహాజనులందరికీ కూడా యీ విధానమే సమ్మతమని నాకు తెలుసు. కృష్ణాజిల్లా మాజీవీడు ప్రాంతంలో బొగ్గుగనులున్నట్టు పరిశోధనలవల్ల తెలుస్తున్నది. ఇటువంటి కొత్త ప్రదేశాలను కూడా గాలించి సాధ్యమైనంతవరకు మన రాష్ట్రంలోని సహజ సంపదను వద్దినీ యోగపరచుటలో వాలనీ పారిశ్రామికాభ్యుదయం సాధించాలని ప్రభుత్వం ఆశిస్తున్నది.

ఏ కార్యక్రమం దేవట్టినా ఎంత శ్రద్ధగా పనిచేసినా దాని ఫలితాలు అనుభవానికి రావడానికి తప్పనిసరిగా కొంత కాలం పడుతుంది. కొన్ని ఫలితాలు చాలకాలం తర్వాతగాని రావు ఫలితాలను గురించి తలచుకొన్నప్పుడల్లా నా కొక కథ గుర్తువస్తుంది. ఒక కథ వృద్ధు డంటు ముదుసలి కొత్తగా నారింజ మొక్కలుబాటి తోట పెంచడానికి కృషి చేస్తున్నాడట. రోజూ ఉదయం సాయంత్రం ఆ మొక్కలకు నీరు కడుతుండేవాడు. కాకా వైనా పాంపిక కాలావరణాన్ని సృష్టించడమన్నదే సమస్య.

సాధారణ వ్యక్తిని అగ్రస్థానంలో వుంచి మన సౌభాగ్యానికి అతనికి ఆధారభూతుణ్ణి చేయడం అన్నది సామాన్యమైన విషయం కాదు. ఇది ఒక్క రోజులో సాధ్యమయ్యేది కాదు జాతి మొత్తం పంచవర్షాల వర్ధనతం పాగించవలసిన కృషి ఇది. ఆర్థికాభివృద్ధి పాంపిక పునరుద్ధరణల రంగంలో మన భవితవ్యాన్ని తీర్చి దిద్దే జాతీయ కృషి సాధనకు పంచవర్ష ప్రణాళికలు సాధనాలు

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి

భారతావని జనపదాల మయం అందువేత ఆర్థికాభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాన్నయినా గ్రామాలకు గ్రామీణులకు వర్తింపజేయడం అని వాక్యం. కనుకనే మన ప్రణాళికలలో గ్రామీణ ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి నిరక్షరాస్యులు మందభాగ్యులు అయిన ప్రజల ఉద్ధరణకు ప్రాధాన్యత ఇవ్వబడింది. భారత దేశంలోని యీ పరిస్థితే ఆంధ్రప్రదేశ్ లో కూడా వుంది. దక్షిణ దేశ ధాన్యాగారంగా మన రాష్ట్రం ఖ్యాతిగాంచింది. రాష్ట్ర జనాభాలోనూ 85 వ తులకు పైగా వ్యవసాయ వృత్తులపైనే జీవిస్తారు గ్రామీణాభివృద్ధికి ఇతోధిక ప్రాముఖ్యత ఇవ్వాలనే మా రాష్ట్రమంతటా నిర్బంధ ప్రాథమిక విద్యా పథకం గ్రామీణ వైద్య సౌకర్యాల విస్తరణ వగైరా జరిగి వృద్ధి కార్యక్రమాల వంటి పెక్కుకీలక పథకాలన్నిటిని తీవ్రతరం చేయడం జరిగింది. సామాన్య వ్యక్తిని అగ్రస్థానంలో వుంచి దేశ సౌభాగ్యానికి అతనిని ఆధారభూతుణ్ణి చేయడమే దీని అంతిమ లక్ష్యం.

ఆంధ్రప్రదేశ్ తృతీయ ప్రణాళిక పెట్టుబడి రూ. 305 కోట్లు అన్న సంగతి మీకు తెలిసిందే. ఈ ప్రణాళికలో వివిధ పద్దులకు చేసిన కేటాయింపులు ఇంచుమించు జాతీయ ప్రణాళికలో ప్రభుత్వ రంగం క్రింద చేసిన కేటాయింపులను అనుసరించి వున్నాయి. వ్యవసాయం నీటి వసతుల పథకాలకు సహజంగానే వీటిలో ప్రముఖ స్థానం లభించింది. ఆ తరువాతి స్థానం విద్యుత్శక్తి అభివృద్ధి పథకాలది ప్రణాళిక మొత్తం పెట్టుబడిలో ద్వితీయ ప్రణాళికలో పారంభించిన పథకాలను పూర్తిచెయ్యడానికి దాదాపు రూ. 120 కోట్లు అవసరం ఇది పోగా మిగిలిన మొత్తం నూతన ప్రాజెక్టులు పథకాలకు లభిస్తుంది.

కేంద్రం సహాయం

ఈ పథకాలకు ఎలా పెట్టుబడి పెటాలి మన లక్ష్యాలను సవిధంగా సాధించుకోవాలి నిజానికి ప్రజల వద్ద నుంచి వస్తువులు పీజులు రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయం ప్రభుత్వ రైతులిచ్చిన కార్యక్రమాలాంటివి కావలసిన భూములు కూడా సరిపోవు. కొంతవరకు కేంద్రం రాష్ట్రానికి సహాయం చేస్తుంది అయితే కేంద్రానికి దాని అవసరాలు దానికుంటాయి కాబట్టి అక్కడి నుంచి లభించే సహాయం పరిమితంగానే వుంటుంది. రూ. 805 కోట్లు ఖర్చు కాగల మన రాష్ట్ర ప్రణాళికకు కేంద్రం నుంచి ఋణాలు గ్రాంటుల ద్వారా దాదాపు రూ. 200 కోట వరకు సహాయం లభించవచ్చు. మిగతా రూ 105 కోట్లను మన రాష్ట్ర ప్రభుత్వం కొత్త పన్నులు విధించడం ద్వారా ఋణాలు చెయ్యడం ద్వారా ఋణాలుగా చెల్లించిన మొత్తాలను కాబట్టడం ద్వారా ఇంకా ఇతర మార్గాల ద్వారా సమకూర్చు కొన వలసివుంది.

ప్రభుత్వం కూడా బహిరంగంగా ప్రజల నుంచి సంస్థల నుంచి తన అప్పులకోసమై అప్పులు పుచ్చుకుంటుంది. ప్రపంచమంతటా ప్రజాస్వామిక ప్రభుత్వాలు తమ జాతివిర్మాణ కార్యక్రమాలపై వెచ్చించటానికి ధన సేకరణకై అవలంబించే ఒకానొక విధానమే ఇది. ఈ విధంగా ప్రజల నుంచి ఋణాలుగా సేకరించిన డబ్బును వారి సంక్షేమానికి ఉద్దేశించిన అనేక చిన్న పెద్ద ప్రాజెక్టులకు ఖర్చు చేస్తారు.

ఈ సంవత్సరానికి మన రాష్ట్ర బడ్జెటుకు సమర్పించిన 1962-63వ సంవత్సరంలో రూ 50 కోట్ల ప్రణాళికా వ్యయంలో కొంతభాగాన్ని సమకూర్చుకోడానికి ప్రజల నుంచి సంస్థల నుంచి ఋణంగా రూ 10 కోట్లు సేకరించబడగలవని నేను ప్రకటించాను. ముఖ్యదశ అయినటువంటి తృతీయ ప్రణాళిక రెండవ సంవత్సరంలో ప్రణాళిక విజయవంతంగా అమలు జరగడానికి కావల్సిన కనీస మొత్తం ఇది. ఈ ఋణ సేకరణ విజయవంతంగా ముగియడం పైనే మన ప్రణాళిక పథకాల ప్రగతి వర్తమాన సంవత్సరంలో వాటి నిర్వహణ ఆధారపడి వున్నాయనే సత్యాన్ని ప్రత్యేకించి చెప్పడం అవసరమనుకుంటాను

మన నూతన ఋణసేకరణ కార్యక్రమానికి సంబంధించిన ముఖ్యాంశాలను ఇప్పుడు క్లుప్తంగా వివరిస్తాను ఈఋణానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు శాఖలలోనూ ఈ శాఖలు లేని చోట్లలో ప్రభుత్వ సబ్ ట్రెజరీలలోనూ మదరభాన్సులు స్వీకరిస్తారు. ఋణానికి ఇవ్వవలసిన కనీస మొత్తం రూ. 100 పన్నెండు సంవత్సరాలు ముగిశాక అంటే 1974 వ సంవత్సరంలో ఈ డబ్బు వాపసు చేస్తారు. చాలా ఎక్కువ రేటులో అంటే 4 1/2 శాతం చొప్పున వడ్డీ లభిస్తుంది. ప్రభుత్వ అప్పుల పోమీపై ఋణం ఇవ్వడం జరుగుతుంది. ఋణం మొత్తాలు చెల్లించే సమయంలో ఋణదాతలకు ముఖ్యమైనది భావితరాల ప్రజల సౌభాగ్యం కోసం ఇప్పుడే గట్టిగా కృషి చెయడమూ అవసరం. ఈ భారత సౌభాగ్యం అనే కొత్తగా బాటవేసి పెంచడానికి అందరూ నీరు పోద్దాం సమిష్టిగా కృషి చేద్దాం.

భారత దేశ భవిష్యత్తుకు రూపు రేఖలు దిద్దుకునే కృషి అనుకున్నంత సులభ సాధ్యం కాదు. ఎందనక హానసక సంవత్సరం పొడుగునా పొలంలో పరిశ్రమించే హాలాయుధులైన రైతు బిడ్డలలాగా నిరంతరం కృషి చేసి సౌభాగ్య సస్యలక్ష్మిని పండిద్దాం వర్గ భేదాలు కులమత ప్రసక్తులు పాక్షీయ తత్వాలకు వ్యక్తిచెప్పి అభ్యుదయ పథంలో పురోగమిద్దాం.

ప్రభుత్వ ఋణానికి ఉదారంగా విరాళాలు

రేడియో ప్రసంగం ద్వారా రాష్ట్ర ప్రజలకు ఆర్థిక మంత్రి విజ్ఞప్తి

హైదరాబాదు ఆగస్టు 16

పదిలోట్లరూపాయల రాష్ట్రఋణం విషయమై గత బుధవారం రాత్రి ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం నుంచి ప్రసంగిస్తూ ఆర్థికశాఖామంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇలా అన్నారు:

"మన రాష్ట్రాభివృద్ధికి, మన ప్రజా క్షేమదాయకానికి పనిచేయడానికి ఒక ముఖ్య విషయంపై నేటిరాత్రి నేను మీముందు ఉద్దేశించి ప్రసంగిస్తున్నాను. 1962 ఆగస్టు 27 1962 సెప్టెంబరు ఒకటవ తేదీలమధ్య ప్రజలనుంచి సంస్థలనుంచి బహిరంగంగా పేకరించబడే రూ. 10 కోట్లు ఋణాన్ని సరిచేసే నేను మీకు చెప్పదలచింది. ఋణానికి సంబంధించిన ముఖ్యాంశాలను వివరించడానికి పూర్వం మనదేశీయ ప్రణాళిక అమలుకు సంబంధించి దీనికగల ప్రాముఖ్యతను మీకు తెలియ చెస్తాను

ఆర్థికాభివృద్ధి ప్రయోజనాలు సమాజంలోని తక్కువప్రాముఖ్యత తరగతుల వారికి ఇతోధికంగా లభిస్తూ. ఆర్థిక శక్తి సంపద ఆదాయాల సమీకరణ చాలాతక్కువగా వుండే పోషలిస్టు సమాజ స్థాపనను మన ప్రణాళికలు లక్షిస్తున్నవనే సంగతి మీకు ఎరిగినదే కనుక పరిణామశాస్త్రం మంచార అన్నట్టు 'వ్యవస్థీకృతమైన కృషిద్వారా విశాలం చెందడానికి గల అవకాశమైన అవకాశాల విషయమై తెలుసుకోడానికి గాని వాటిని వినియోగించుకోడానికి గాని ఇప్పటి వరకూ చాలా కొద్ది అవకాశం మాత్రమే లభించిన సామాన్య వ్యక్తికి తన జీవన ప్రమాణం అభివృద్ధికి దేశ సౌభాగ్యానికి యథాశక్తి తోడ్పడగలడానికి వీలుకలిగించడానికై అనువైన పాంపిక వాతావరణాన్ని సృష్టించడమన్నదే సమస్య.

సాధారణ వ్యక్తిని అగ్రస్థానంలో వుంచి మన సౌభాగ్యానికి అతనిని ఆధారభూతుణ్ణి చేయడం అన్నది సామాన్యమైన విషయం కాదు. ఇది ఒక్క రోజులో సాధ్యమయ్యేది కాదు జాతి మొత్తం పంచవర్షాల వర్ధనతం సాగించవలసిన కృషి ఇది. ఆర్థికాభివృద్ధి పాంపిక పునరుద్ధరణల రంగంలో మన భవితవ్యాన్ని తీర్చి దిద్దే జాతీయ కృషి సాధనకు పంచవర్ష ప్రణాళికలు సాధనాలు

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి

భారతావని జనపదాల మయం అందువేత ఆర్థికాభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాన్నయినా గ్రామాలకు గ్రామీణులకు వర్తింపజేయడం అని వాక్యం. కనుకనే మన ప్రణాళికలలో గ్రామీణ ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి నిరక్షరాస్యులు మందభాగ్యులు అయిన ప్రజల ఉద్ధరణకు ప్రాధాన్యత ఇవ్వబడింది. భారత దేశంలోని యీ పరిస్థితే ఆంధ్రప్రదేశ్ లో కూడా వుంది. దక్షిణ దేశ ధాన్యాగారంగా మన రాష్ట్రం ఖ్యాతిగాంచింది. రాష్ట్ర జనాభాలోనూ 85 వ తులకు పైగా వ్యవసాయ వృత్తులపైనే జీవిస్తారు గ్రామీణాభివృద్ధికి ఇతోధిక ప్రాముఖ్యత ఇవ్వాలనే మా రాష్ట్రమంతటా నిర్బంధ ప్రాథమిక విద్యా పథకం గ్రామీణ వైద్య సౌకర్యాల విస్తరణ వగైరా జరిగి వృద్ధి కార్యక్రమాల వంటి పెక్కుకీలక పథకాలన్నిటిని తీవ్రతరం చెయడం జరిగింది. సామాన్య వ్యక్తిని అగ్రస్థానంలో వుంచి దేశ సౌభాగ్యానికి అతనిని ఆధారభూతుణ్ణి చేయడమే దీని అంతిమ లక్ష్యం.

ఆంధ్రప్రదేశ్ తృతీయ ప్రణాళిక పెట్టుబడి రూ. 305 కోట్లు అన్న సంగతి మీకు తెలిసిందే. ఈ ప్రణాళికలో వివిధ పద్దులకు చేసిన కేటాయింపులు ఇంచుమించు జాతీయ ప్రణాళికలో ప్రభుత్వ రంగం క్రింద చేసిన కేటాయింపులను అనుసరించి వున్నాయి. వ్యవసాయం నీటి వసతుల పథకాలకు సహజంగానే వీటిలో ప్రముఖ స్థానం లభించింది. ఆ తరువాతి స్థానం విద్యుత్శక్తి అభివృద్ధి పథకాలది ప్రణాళిక మొత్తం పెట్టుబడిలో ద్వితీయ ప్రణాళికలో పారంభించిన పథకాలను పూర్తిచెయ్యడానికి దాదాపు రూ. 120 కోట్లు అవసరం ఇది పోగా మిగిలిన మొత్తం నూతన ప్రాజెక్టులు పథకాలకు లభిస్తుంది.

కేంద్రం సహాయం

ఈ పథకాలకు ఎలా పెట్టుబడి పెటాలి మన లక్ష్యాలను సవిధంగా సాధించుకోవాలి నిజానికి ప్రజల వద్